# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చాకే ఎల్బీనగర్ కు అధిక నిధుల కేటాయింపు: మధుయాష్కి గౌడ్

## శ్రీనివాస కాలనీలో రూ. 81 లక్షలతో డ్రైనేజీ పనులకు శంకుస్థాపన, సీసీ కెమెరాలు ప్రారంభించిన మధుయాష్కి గౌడ్

**ఎల్బీనగర్ నీలగిరి వార్త (ఆగస్టు 2):**



కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే ఎల్బీనగర్ నియోజకవర్గానికి అధిక నిధులు విడుదల అవుతూ అభివృద్ధి పనులు జరుగుతున్నాయని.. సీఎం రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గం మాదిరిగా ఎల్బీనగర్ కు కూడా ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ నిధులు మంజూరు చేస్తున్నారని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు.

సాహెబ్ నగర్ డివిజన్ శ్రీనివాస కాలనీలో రూ. 81 లక్షలతో చేపట్టనున్న డ్రైనేజీ నిర్మాణ పనులకు మాజీ కార్పొరేటర్లు మొద్దు లచ్చిరెడ్డి, లక్ష్మీ ప్రసన్న గౌడ్ గార్లతో కలిసి ఆదివారం శంకుస్థాపన చేశారు. అదేవిధంగా రూ. 9 లక్షలతో కాలనీలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను కూడా మధుయాష్కి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మధుయాష్కి మాట్లాడుతూ... సాహెబ్ నగర్ డివిజన్ లోని శివారు కాలనీలన్నింటిలో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇటీవలే జోనల్ కమిషనర్ తో సమావేశమై.. రోడ్లు, ఇతర అభివృద్ధి పనులపై సమీక్షించామని.. త్వరలో శివారు కాలనీలలో కొత్త రోడ్ల కోసం నిధులు మంజూరు చేయిస్తామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం నిధులన్నీ కాలేశ్వరానికి మళ్ళించిందని.. కానీ మా ప్రజా ప్రభుత్వం నిధులు ఇక్కడే ఖర్చు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఎన్నికలప్పుడే రాజకీయాలు తప్ప.. మిగతా సమయంలో అభివృద్ధి లక్ష్యంగా తాము పని చేస్తున్నట్లు పేర్కొన్నారు. చదువుకునే రోజుల్లో చిన్నప్పుడు తాను సాహెబ్ నగర్ లో ప్రాంతంలో తిరిగే వాళ్ళమని.. ఇక్కడ చాలా మంది స్నేహితులు ఉన్నారని పేర్కొన్నారు.

కార్యక్రమంలో సీనియర్ నాయకులు మకుటం సదాశివుడు, డివిజన్ల అధ్యక్షులు కేతావత్ రమేష్ నాయక్, పర్వతి గణేష్ రెడ్డి, శ్రీనాథ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, నేలపాటి రామారావు, జిల్లా ఉపాధ్యక్షులు కొండోజు శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ స్వర్ణ మాధవి, విద్యా రెడ్డి, సూర్యనారాయణ, శశికాంత్ నందకిషోర్ , శ్రీనివాస కాలనీ అధ్యక్షులు చిత్తరంజన్ , వివిధ కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య యువజన విభాగం కార్యదర్శిగా నీలా రవీందర్ నియామకం

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్ ఆగస్టు02 షాద్నగర్ / హైదరాబాద్:**






తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శిగా షాద్నగర్ పట్టణానికి చెందిన ప్రముఖ యువ నాయకులు నీలా రవీందర్ నియమితుల య్యారు. ఈ నియామకం పట్ల ఆర్యవైశ్య సంఘం వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి పదవిని అలంకరించేందుకు అవకాశం కల్పించిన తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు శ్రీ అమరవాది లక్ష్మీనారాయణ గారికి మరియు రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు శ్రీ గందే సురేష్ గారికి నీలా రవీందర్ ప్రత్యేక కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలిపారు. సుదీర్ఘ సామాజిక, సేవా ప్రస్థానం: నీలా రవీందర్ గత దశాబ్ద కాలానికి పైగా వివిధ సేవా, సామాజిక కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ వస్తున్నారు:

2010: ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం కార్యవర్గ సభ్యుడిగా తొలిసారిగా బాధ్యతలు చేపట్టి సంఘం బలోపేతానికి కృషి చేశారు.

2017: షాద్నగర్ వాసవి క్లబ్ మరియు

2024 రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం కోశాధికారిగా బాధ్యతలు నిర్వర్తించి, ఆర్థిక నిర్వహణలోనూ, సేవా కార్యకలాపాలలోనూ తనదైన ముద్ర వేసారు.

మరియు అనేక సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ వస్తున్న ఆయన సేవలను గుర్తించిన రాష్ట్ర నాయకత్వం తాజాగా అత్యంత కీలకమైన రాష్ట్ర యువజన సంఘం కార్యదర్శి బాధ్యతలను అప్పగించింది.

అభినందనల వెల్లువ: రాష్ట్ర కార్యదర్శిగా ప్రమాణస్వీకారం చేసిన నీల రవీందర్‌ను పలువురు రాజకీయ, సామాజిక, కుల సంఘాల ప్రముఖులు, మిత్రులు మరియు శ్రేయోభిలాషులు ఘనంగా అభినందించారు. భవిష్యత్తులోనూ ఆయన మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని, సమాజానికి మరింత సేవనందించాలని ఆకాంక్షించారు. ఈ నియామకం ద్వారా షాద్నగర్ ప్రాంతానికి రాష్ట్ర స్థాయిలో మరోసారి ప్రాతినిధ్యం దక్కడం పట్ల స్థానిక ఆర్యవైశ్య సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు

# ఆర్టీసీ కాలనీలో ఉచిత యోగ శిక్షణ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ హాజరు



**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ మున్సిపాలిటీ 8వ వార్డులోని ఆర్టీసీ కాలనీలో ప్రాథమిక పాఠశాల ఆవరణలో పతంజలి యోగ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత యోగ శిక్షణ కార్యక్రమం ఐదవ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ హాజరై మాట్లాడారు. ఆరోగ్యకరమైన జీవనశైలికి యోగ ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరూ నిత్యం యోగాభ్యాసం చేయాలని ఆయన సూచించారు. పతంజలి యోగ సమితి నిర్వహిస్తున్న ఉచిత యోగ శిక్షణ కార్యక్రమాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు కౌన్సిలర్ సుదీర్, పానుగంటి శశిధర్, మఠం గవయ్య, కాలనీ వాసులు, యోగ సాధకులు తదితరులు పాల్గొన్నారు...

# అంతర్జాతీయ స్నేహితులదినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్న దోనేపూడి రమాదేవి

**మియాపూర్ నీలగిరి వార్త ..**





అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవాన్ని మియాపూర్ డివిజన్ లో ఘనంగా నిర్వహించిన ప్రసాద్స్ ఫౌండేషన్ డైరెక్టర్, మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ నాయకురాలు దోనేపూడి రమాదేవి. గత 20 సంవత్సరాలుగా కలసి మెలసి ఉన్న మహిళామణులు అందరము అందంగా, ఆనందంగా అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం జరుపుకోవడం చాలా చాలా ఆనందంగా ఉందన్నారు. కష్టంలో, సుఖంలో, మేమంతా కలిసి ఒకరికి ఒకరు అండగా ఉంటామని ఆమె తెలిపారు, మాకు అందరికి స్నేహం విలువలు తెలుసు అని, అందుకే మా అందరి జీవితాల్లో స్నేహం అనే వెలుగులు నింపుకున్నామని చెప్పారు. ప్రతి మనిషికి జీవితంలో ఎంతో కొంత మంది మంచి స్నేహితులను సంపాదించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో 100 మంది మహిళలు, పిల్లలు పాల్గొన్నారు,ఈ కార్యక్రమంలో గాయత్రి, రాజేశ్వరి, పద్మశ్రీ, దోనేపూడి మంజుల , సింధూర , మాధురి , ఉష , శాంతి, భవాని, మరియు అనేక మంది మహిళా మణులు మరియు పిల్లలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందరికి ఆటలపోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు, అలాగే కేక్ కట్ చేసి, స్వీట్స్ పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపి స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు దోనేపూడి రమాదేవి

# కాంగ్రెసును నమ్ముకున్న వాళ్లకు న్యాయం జరగాలి.

## ప్రియాంక గాంధీ సంఘటన్ ఆల్ ఇండియా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు యమునా రెడ్డి. వరంగల్ లో పిజీఎస్ఏఐ సమావేశం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**




కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న వాళ్లకు న్యాయం జరగాలని ప్రియాంక గాంధీ సంఘటన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు ఆరుముల్ల యమునా రెడ్డి అన్నారు. ఆదివారం వరంగల్ నగరంలోని రోటరీ క్లబ్లో వరంగల్ జిల్లా ప్రియాంక గాంధీ సంఘటన్ ఆల్ ఇండియా (పీజీ ఎస్ ఏ ఐ) ఇన్చార్జి మేదరబోయిన రమేష్ అధ్యక్షతన రాష్ట్రస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యమునా రెడ్డి మాట్లాడుతూ వలస వచ్చిన వేరే పార్టీ కార్యకర్తల నుండి కాంగ్రెస్ పార్టీని కాపాడుకోవాలన్నారు. సామాన్యుడి కోసం ఏర్పాటు చేసిన అదృష్ట ఫలాలను దళారుల చేతులకు వెళ్లకుండా చేయాలన్నారు. ప్రతి సమస్యను పై స్థాయి కాంగ్రెస్ కమాండర్స్ కి తెలియజేయటం జరుగుతుందని యమనారెడ్డి పేర్కొన్నారు. నిక్రమమైన పరిపాలని అందించటం కోసం పిజిఎస్ బాధ్యతగా వ్యవహరించడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ అంటే ఒక క్రిస్టియన్ ఒక ముస్లిం అనే ముద్రతో ప్రతిపకాలు ఎత్తిచూపుతున్న తరుణంలో హిందూ ఓటు బ్యాంక్ కాపాడుకోవడం కోసం కృషి చేయాలన్నారు.. హిందూ ఓటు బ్యాంక్ కాపాడుకోవడం పిజిఎస్ ముఖ్య ఉద్దేశాలు ఇది తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ గా తాను తీసుకున్న నిర్ణయాలు ఈ ప్రియాంక గాంధీ సంఘటని ఆల్ ఇండియా ఆర్గనైజేషన్తో ఒకనూతన ఉద్దేశంతో ఉత్సాహంతో ప్రతి కార్యకర్త సంతోషపడేలా చేయాలని లక్ష్యంతో తన లాంటి వారిని ఎంచుకోవడం జరుగుతుందన్నారు. దీనిలో ప్రతి పోస్ట్ కి ఒక విలువ ఉంటుంది ఆ విలువకు తగ్గట్టుగా నాయకుడిని ఎంచుకోవడం జరుగుతుంది. అనుకోకుండా పోస్ట్ తీసుకొని పర్సనల్ యాక్టివిటీస్ కి ఉపయోగించుకుని పార్టీకి వర్క్ చేయని వాళ్లను డిస్మిస్ చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందెల్లి ప్రకాష్, వర్కింగ్ ప్రెసిడెంట్ , మీడియా ఇంచార్జి నాంపల్లి యాదవ్, జిల్లా అధ్యక్షులు ఎస్ వెంకన్న, వరంగల్ నగర అధ్యక్షులు బిల్లా శ్రీకాంత్, నియోజకవర్గ ఇన్చార్జి కొండేటి మహేందర్, వర్ధన్నపేట ఇన్చార్జి నందిపాక భాస్కర్, ఎండి. అస్మా తదితరులు పాల్గొన్నారు.

# పిఎ సి చైర్మన్ గాంధీ ని కలసి శ్రీ రామ్ నగర్ కాలనీ సమస్యల పరిష్కారం కై వినతి



**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

కొండాపూర్ డివిజన్ పరిధిలోనీ శ్రీ రామ్ నగర్ కాలనీ సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బలరామ్ యాదవ్ అద్వర్యంలో ఆదివారం రోజు శేర్లింగంపల్లి ఎమ్మెల్యే పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీని కలిసి అమ్మవారి గుడి నిర్మాణం గురించి మరియు వాటర్ సమస్య గురించి వివరించడం జరిగింది. వారు వెంటనే వాటర్ వర్క్స్ మేనేజర్ సందీప్ తో మాట్లాడి రోజు మార్నింగ్ టైం లో నీటి విడుదల చేయాలని అలాగే కొద్దిగా సమయం పెంచాలని చెప్పడం జరిగింది. అమ్మవారి గుడి గురించి ప్రత్యేకంగా చర్చిద్దామని చెప్పారు కాలనీ పెద్దలు, యువకులు పెద్ద ఎత్తున రావడం జరిగింది వారికి పేరుపేరునా బలరామ్ యాదవ్ ధన్యవాదాలు తెలిపారు.

# సత్య సంకల్పముతో జీయర్ స్వామి చేపట్టిన శ్రీరామ హృదయ కలశము.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



ఆదివారం రోజు శ్రీ రామ హృదయ కళశ సస్తంగ్ మన దాసరిపల్లె గ్రామంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి మంగళ శాసనాలతో సాయంత్రం దాసరిపల్లెలోని శ్రీ హనుమాన్ ఆలయంలో శ్రీ రామ హృదయ కళశ సస్తంగ్ విష్ణు పారాయణం నర్సంపేట శాఖ వికాస తరంగిణి మహిళా సభ్యులచె ఘనంగా జరిగింది, ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు శ్రీబచ్చురాధాకృష్ణ మాట్లాడుతూ జగదాచార్య స్వామి వారి 70 వ తిరునక్షత్ర సందర్భంగా కుగ్రామాల్లో ఆధ్యాత్మిక శోభ ఇంటింటా విష్ణు పారాయణములు శ్రీరామ మదిలో ప్రజలందరూ ఉండాలని రెండు బియ్యం గింజలు అట్టి హృదయ కళశములో వేసి దైవ కటాక్షం కలగాలని చిన జీయర్ స్వామి వారి ఆకాంక్ష సమాజ క్షేమం శ్రీరామ రాజ్యం మళ్ళీ రావాలని వారివారి మాటల్లో సట్ల. వీరయ్య, గోదా. పద్మ తదితరులు మాట్లాడారు, శ్రీవైష్ణవ అర్చక స్వామి ముదుంబై. రామానూజాచార్య మున్ముందు కళశ హృదయానికి పూజాధికాలు మంగళహారతి సమర్పించిన విష్ణు మూర్తి అవతార ఘట్టం పాలకడలి లో శేషతల్పం పై ఉన్న విష్ణు పాదాలు తాకడానికి వస్తున్న తాబేలు కు మరు జన్మలో గుహుడు గా ని పడవలో వస్తాను అపుడు నీకు పాద స్పర్శ కాకుండా ఆలింగనం చేసే వరం ప్రసాధించ్చాడు ఇలా దైవ మహిమ గురించి మాట్లాడారు, చివరగా గ్రామంలోని పెద్దలు మహిళలు కార్యకర్తలు ఆలయ కమిటీ బాధ్యులు పిడికెడు బియ్యం గింజలు శ్రీరామ హృదయ కలశ స్పర్శ చేసి సమర్పించిన శ్రీరాముడి మదిలో శ్రీరాముడి దీవెనలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ఆధ్యాత్మిక కార్యక్రమము అత్యంత వైభవముగా. ముగిసింది, కార్యక్రమం లో వికాస తరంగిణి జిల్లా కమిటీ రాధాకృష్ణ, దయాకర్, తిరుమాల్, తిరుమల దేవస్థానం బాధ్యులు కృష్ణమూర్తి, విటి మహిళలు, సభ్యులు పాల్గొన్నారు, సజీవని ఆశ్రమములో విద్యార్థుల వద్ద శ్రీరామ కళశ హృదయము పిల్లలచె ఘనంగా ఎంపీ. కృష్ణా రావు శ్రీరామ అష్టోత్తరపూజలు పారాయణం చేయించారు, ఇట్టి కార్యక్రమం లో వైస్ ప్రెసిడెంట్ వెంశెట్టి.రమాదేవి శ్రీనివాస్, రేణుక, కల్పన నిర్వాహకులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువకుడిని పరామర్శించిన బీఆర్ఎస్ నేతలు

## కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు చేయడంలో విఫలమైందని విమర్శ

**ముదిగొండ, నీలగిరి వార్త, ఆగస్టు 2.**



ముదిగొండ మండలం న్యూ లక్ష్మీపురం గ్రామానికి చెందిన నిరుద్యోగ యువకుడు గడ్డం వేణు ఇటీవల ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన నేపథ్యంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాత మధు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ఆదివారం ఆస్పత్రికి వెళ్లి ఆయనను పరామర్శించారు.వేణు ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న నాయకులు, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ భృతి వంటి ఎన్నికల హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. దీంతో నిరుద్యోగ యువత తీవ్ర నిరాశకు గురవుతోందని పేర్కొన్నారు.నిరుద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. నిరుద్యోగుల హక్కుల సాధన కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని, బాధితులకు అండగా నిలుస్తుందని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెరటుపల్లి లో ఘనంగా గీతా జ్ఞాన యజ్ఞం

**రఘునందన స్వామి ఆరాధన ఉత్సవాల్లో భక్తుల వెల్లువ**

**గీతా పారాయణం, విష్ణు సహస్రనామం.. స్వామీజీల ఆధ్యాత్మిక ప్రవచనాలు**





**గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి, ఆగస్టు 2:**

గట్టుపల్ మండలంలోని తెరటుపల్లి గ్రామ శ్రీ భక్త మార్కండేశ్వర స్వామి దేవాలయంలోహా 41వ, శ్రీ రఘునందన స్వామి ఆరాధన ఉత్సవాల సందర్భంగా ఆదివారం శ్రీమద్భగవద్గీత--విష్ణు సహస్రనామ జ్ఞానయజ్ఞం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. జ్ఞానయజ్ఞం శిష్యబృందం, నిర్వహణ కమిటీ, గ్రామ భక్తసమాజం సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మహబూబ్ నగర్ జిల్లా శ్రీ నిత్యశుద్ధానందగిరి స్వామి,రామదూత ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శివానందగిరి స్వామి వారి చేతుల మీదుగా ప్రణవ పతాకావిష్కరణ, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. శివాలయంలో భవాని శంకర స్వామికి రుద్రాభిషేక బిల్వార్చనలు పూజలు నిర్వహించారు.అనంతరం సామూహిక శ్రీమద్భగవద్గీత పారాయణం, విష్ణు సహస్రనామ పారాయణం, గీతా గాన యజ్ఞం, ఆధ్యాత్మిక సదస్సు నిర్వహించారు. స్వామీజీల ఆధ్యాత్మిక ప్రవచనాలు భక్తులను ఆధ్యాత్మిక భావంలో ముంచెత్తాయి.బ్రహ్మశ్రీ పాల పవన్ శర్మతో పాటు పలువురు స్వామీజీలు మంత్రోచ్చారణలచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన భక్తులకు నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అనంతరం స్వామీజీలను శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో నిర్వహణ కమిటీ అధ్యక్షుడు తేలుకుంట లక్ష్మయ్య, శ్రీరామదాసు సత్యనారాయణ, ఆధ్యాత్మికవేత్త, ఐజేయూ రాష్ట్ర కార్యదర్శి వర్కాల యాదగిరి, గంజి చిన్న మారయ్య, వీరమల్ల యాదయ్య, తేలుకుంట మోహన్‌దాస్, ఆలయ కమిటీ అధ్యక్షులు చిలుకూరి వెంకటేశం, కార్యదర్శి వర్కాల అశోక్, పద్మశాలి కుల పెద్దలు కర్నాటి సుదర్శన్, పున్న శంకరయ్య, వర్కాల ధనుంజయ, చిలుకూరిమారయ్య, వర్కాల నరసింహ, చిలుకూరి రవి, మాజీ ఎంపిటిసి సత్తయ్య, నేలశీటి స్వామి, తేలుకుంట చెన్నయ్య కుమారులు, లక్ష్మయ్య, హరినాథ్, సోక్కయ్య, ఆలయ అర్చకులు రామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు.

## వరంగల్ జిల్లా ఓబీసీ జనరల్ సెక్రెటరీగా కర్నే రవీందర్ నియామకం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



ఆదివారం బిజెపి జిల్లా నాయకుడు తరనే రవీందర్ ను వరంగల్ జిల్లా ఓబీసీ జనరల్ సెక్రెటరీగా నియమిస్తూ బిజెపి పార్టీ అధిష్టానం ఉత్తర్వులు వెల్లడించింది. ఈ సందర్భంగా కర్నే రవీందర్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబికి, రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు కి, జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ కి, అలాగే బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు కి నా హృదయపూర్వక ధన్యవాదాలు.నాపై నమ్మకం ఉంచి, వరంగల్ జిల్లా ఓబీసీ జనరల్ సెక్రటరీగా బాధ్యతలు అప్పగించడం నాకు ఎంతో గౌరవంగా ఉంది.జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలను, అన్ని కులాలను సమన్వయం చేసుకుంటూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అంకితభావంతో పనిచేస్తాను. పార్టీ బలోపేతానికి, ప్రజాసేవకు నా వంతు కృషిని పూర్తి స్థాయిలో కొనసాగిస్తాను. నాపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి మరోసారి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## జగన్ డాన్స్ స్టూడియో ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవం

**చిన్నారులచే కేకు కోసి సంబరాలు**




**దేవరకొండ నీలగిరి వార్త**

స్నేహితుల దినోత్సవం చిన్నారులలో ఆనందం వెల్లి విరిసింది. ఆదివారం జగన్ డాన్స్ స్టూడియో ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు ఒకరికి ఒకరు స్నేహ కంకణాన్ని కట్టుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాన్స్ మాస్టర్ జగన్ మాట్లాడుతూ స్నేహం కన్నా గొప్పది మరొకటి లేదని కల్మిషం లేని స్నేహం ప్రాణం ఉన్నంతవరకు ఉంటుందని చిన్నారులలో స్నేహ భావాన్ని పెంపొందించేందుకు డాన్స్ స్టూడియో కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్య, డాన్స్ మాస్టర్స్ చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఆర్ ఆర్ తోటలోని మైసమ్మ దేవాలయం లో జరిగిన బోనాల వేడుకల్లో పాల్గొన్న 32వ డివిజన్ మాజీ కార్పొరేటర్ పల్లం పద్మారవి.



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్‌లోని ఎస్ ఆర్ ఆర్ తోట మైసమ్మ దేవాలయం వద్ద జరిగిన బోనాల వేడుకల్లో పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆమె స్వయంగా ప్రత్యేక టెంట్ ఏర్పాటు చేయించారు.ఈ సందర్భంగా స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు. భక్తిశ్రద్ధల నడుమ బోనాల వేడుకలు ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించారు.

## ఆదుకోవాలని వేడుకలు

**నిరుపేద కుటుంబం అనారోగ్య సమస్యలతో ఇంటికే పరిమితం ఆదుకొని ఆదరించాలంటున్న దువ్వ వెంకటేశ్వర్లు**

**దేవరకొండ నీలగిరి వార్త**



ఆర్థిక ఇబ్బందులు రెక్కాడితే గాని కానీ డొక్కాడని కుటుంబం వయసు మీద పడింది తన భార్య సైతం కూలి పనులకు వెళుతుంది మాయదారి రోగం రావడంతో గాంధీ ఆసుపత్రిలో రెండు నెలలుగా ఉండి రోగానికి చికిత్స చేయించుకున్నాడు పట్టణానికి చెందిన దువ్వ వెంకటేశ్వర్లు దీనికి తోడు డిశ్చార్జ్ ఇంటికి వచ్చిన వెంకటేశ్వర్లకు కనీసం తినడానికి ఆర్థిక స్తోమత లేకపోవడంతో మంచానికే పరిమితమై ఆదుకునే వారికోసం ఎదురు చూస్తున్నాడు. సంజయ్ కాలనీకి చెందిన దువ్వ వెంకటేశ్వర్లు తన జబ్బు ప్రాణాల తో ముడిపడి ఉందని ప్రస్తుతం తాను ఆపరేషన్ చేయించుకున్నానని లేవలేని పరిస్థితుల్లో కుటుంబం పోషణ భారంగా మారిందని దాతలు ముందుకు వచ్చి సహాయం అందించాలని వేడుకుంటున్నాడు.

## హైదరాబాద్ నగరంలో ని హరిహర కళాక్షేత్రంలో సామాజిక సేవ అందించినందుకు గాను

**వరంగల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు దుబ్బా శ్రీనివాస్ కు.సమాజ సేవ సామ్రాట్ అవార్డు.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



హైదరాబాద్ నగరంలో హరిహర కళాక్షేత్రం లో వరంగల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు దుబ్బా . శ్రీనివాస్. తో పాటు రాష్ట్రాల నుండి అనేక సంస్థల్లో పనిచేస్తున్న అనేక సేవా సంస్థలో పనిచేస్తున్న అనేక కార్యక్రమాలను చేపడుతున్న అందరిని గుర్తించి సేవా తత్పర్లుగా ప్రకటించడం జరిగింది అందులో భాగంగా సమాజ సేవ సామ్రాట్ అవార్డు ను శ్రీనివాస్ కి అందజేయడం జరిగిందని తెలిపారు. కేవలం ఒకే జాతి కోసం కాకుండా అన్ని వర్గాల కోసం పేద బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం కృషి చేస్తున్న సేవా కార్యక్రమాల్లో నిమగ్నమై అన్నదానాలు. తోపాటు అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్న సందర్భంగా రాజకీయాలతో నిరంతరం కృషి చేస్తూ అనేక ఒడిదుడుకులు ఎదుర్కొని ఈరోజు సేవా తత్పరుడిగా ప్రజల మనిషిగా నిత్యం కృషి చేస్తూ తన సొంత పని కంటే మిన్నగా నిరాడంబరంగా పనిచేస్తున్న శ్రీనివాస్ కి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మహేంద్రవాడ వెంకటేశ్వర తో పాటు కోటా శంకర్రావు అనేక సినీ రంగాల్లో పనిచేస్తున్న వారు అదే విధంగా. లింబాద్రి మున్సిపల్ చైర్మన్ అనేక గురువులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తొమ్మిది రాష్ట్రాలతో పాటు వరంగల్ జిల్లా నుండి సదాశివుడు, బద్రి, కృష్ణ, రఘు, సంతోష్, రమేష్ తో పాటు దుబ్బ శ్రీనివాస్ కుటుంబ సభ్యులంతా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారందరికీ దుబ్బా శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## రావిరాల చిన్న వీరయ్య కు ఘన సన్మానం

**దేవరకొండ నీలగిరి వార్త**



శ్రీశైలం అఖిల భారత పద్మశాలి నిత్య అన్నదాన సత్రం కార్య నిర్వహక అధ్యక్షుడిగా దేవరకొండ పట్టణానికి చెందిన రావిరాల చిన్న వీరయ్య ఎన్నికైన సందర్భంగా రిపోర్టర్ ముసిని అంజన్ కుమార్ శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రావిరాల చిన్న వీరయ్య మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన సత్రం పెద్దలకు, సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తూ, నిత్య అన్నదాన సత్రం అభివృద్ధికి కృషి చేస్తానని, భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు సభ్యులందరితో సమన్వయంగా పనిచేస్తానని పేర్కొన్నారు. ముసిని అంజన్ కుమార్ మాట్లాడుతూ, సేవాభావం, క్రమశిక్షణ, సమాజం పట్ల అంకితభావం కలిగిన రావిరాల చిన్న వీరయ్యకు ఈ బాధ్యత దక్కడం అభినందనీయమని అన్నారు. ఆయన నాయకత్వంలో నిత్య అన్నదాన సత్రం మరింత అభివృద్ధి చెంది భక్తులకు విశిష్ట సేవలు అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## లిటిల్ ఫ్లవర్ అప్పర్ ప్రైమరీ స్కూల్లో స్నేహితుల దినోత్సవం

**దేవరకొండ నీలగిరి వార్త**




స్నేహానికన్న మిన్న లోకాన ఏదీ లేదురా ... అన్న పాట నిజం చేస్తూ చిన్నారులంతా పాఠశాలలో కల్మిషం లేనిది ప్రేమ అంటూ విన్నూతంగ స్నేహితుల దినోత్సవాన్ని జరుపుకున్నారు. దేవరకొండ పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ అప్పర్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులు స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్నేహ కంకణం కట్టుకొని ఎంతో సరదాగా స్నేహం పంచుకున్నారు .ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండ్ మాట్లాడుతూ స్నేహం అంటే ఎవరు కొనలేనిది స్నేహానికి కులం మతం కనిక పేద తేడా ఉండదని కేవలం ప్రేమించే మంచి గుణం ఉన్న ప్రతి ఒక్కరూ స్నేహితులే అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడులో కంటి చూపుతో ఎవరు బాధపడొద్దు

**కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ సంకల్పం**

**ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికొనసాగుతున్న కంటి వైద్య శిబిరం**

**చండూరు, నీలగిరి వార్తా ప్రతినిధి, ఆగస్టు 2:**



మునుగోడు నియోజకవర్గంలో మాజీ ఎంపీ కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాలు కొనసాగుతున్నాయి. కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్, ఫీనిక్స్ ఫౌండేషన్, శంకర కంటి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం మునుగోడు క్యాంపు కార్యాలయంలో 16వ ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. కోమటిరెడ్డి సుశీలమ్మ చిత్రపటానికి నివాళులర్పించి శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరంలో 415 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, 157 మందిని శస్త్రచికిత్సలకు ఎంపిక చేశారు. వారిని హైదరాబాద్ నానక్‌రామ్‌గూడలోని శంకర కంటి ఆసుపత్రికి ఉచిత చికిత్స కోసం తరలించారు. నిర్వాహకుల వివరాల ప్రకారం ఇప్పటివరకు నిర్వహించిన 15 విడతల శిబిరాల్లో మొత్తం 11,654 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, 2,490 మందికి ఉచిత కంటి శస్త్రచికిత్సలు చేయించారు. అలాగే 5,272 మందికి ఉచితంగా కళ్లజోళ్లు పంపిణీ చేశారు. మునుగోడు నియోజకవర్గంలో కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్యం అందించి, భవిష్యత్తులో 10 వేల మందికి పైగా కంటి శస్త్రచికిత్సలు నిర్వహించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## లంజపల్లి బక్కమ్మ మృతికి బహుజన నాయకుల ఘన నివాళులు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 2**



మునగాల:బహుజన నాయకులు మునగాల మండల కేంద్రానికి చెందిన లంజపల్లి కోటయ్య, మాతృమూర్తి శ్రీమతి లంజపల్లి బక్కమ్మ, పరమపదించడం అత్యంత విషాదకరమని పలువురు బహుజన నాయకులు పేర్కొన్నారు,వారి భౌతికకాయానికి నివాళులర్పించిన సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,శ్రీమతి బక్కమ్మ, విలువలతో కూడిన ఆదర్శ జీవితాన్ని గడిపి,కుటుంబానికి ధైర్యాన్ని,సమాజానికి మంచి విలువలను అందించిన గొప్ప మాతృమూర్తిగా నిలిచారని కొనియాడారు, ఆమె మరణం కుటుంబ సభ్యులకు మాత్రమే కాకుండా,బహుజన సమాజానికి కూడా తీరని లోటని పేర్కొంటూ, దివంగతురాలి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు,అలాగే ఈవిషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు శ్రీ లంజపల్లి కోటయ్య,వారి కుటుంబ సభ్యులకు ప్రసాదించాలని ఆకాంక్షించారు, ఈకార్యక్రమంలో ఎమ్మెస్ పి జిల్లానాయకులు కొత్తపల్లి అంజయ్య మాదిగ,బీఎస్పీ కోదాడ నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ మాతంగి యేసుబాబు,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పాతకోట్ల నాగరాజు మాదిగ,బహుజననాయకులు కత్తి నాగబాబు, దారా వెంకన్న,దారా శ్రీను, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు,బహుజన ఉద్యమ నాయకులు, కార్యకర్తలు,గ్రామస్థులు తదితరులు పాల్గొని దివంగత శ్రీమతి లంజపల్లి బక్కమ్మ గారికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు, ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ,శ్రీమతి లంజపల్లి బక్కమ్మ, జీవితం భావితరాలకు ఆదర్శప్రాయమని,వారి సేవలు,విలువలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని పేర్కొన్నారు, అనంతరం రెండు నిమిషాల మౌనం పాటించి లంజపల్లి బక్కమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# స్నేహమే శాశ్వత బంధం...



**మునగాలలో ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు...**

**ఫ్రెండ్‌షిప్ బ్యాండ్లతో శుభాకాంక్షలు.. మధుర స్మృతులను నెమరువేసుకున్న మిత్రులు...**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 02**

మునగాల:ప్రపంచంలో ఎన్నో బంధాలు ఉన్నప్పటికీ స్వార్థం లేని, నమ్మకంతో నిండిన అనుబంధం స్నేహమేనని చాటిచెప్పే స్నేహితుల దినోత్సవాన్ని మునగాల మండల వ్యాప్తంగా ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఆగస్టు మొదటి ఆదివారం జరుపుకునే ఫ్రెండ్‌షిప్ డే సందర్భంగా చిన్నారులు, యువత, విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, వివిధ వర్గాలకు చెందిన స్నేహితులు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. గ్రామాల్లో, విద్యాసంస్థల్లో, కార్యాలయాల్లో స్నేహితులు ఒకరికొకరు ఫ్రెండ్‌షిప్ బ్యాండ్లు కట్టుకుని, పూల గుచ్ఛాలు అందించి, మిఠాయిలు పంచుకుంటూ ఆప్యాయంగా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. స్నేహితులంతా ఒకచోట చేరి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఆనందంగా గడిపారు. చదువుకునే రోజుల్లో జరిగిన సరదా సంఘటనలు, కలిసి చేసిన ప్రయాణాలు, కష్టసుఖాల్లో ఒకరికొకరు అందించిన తోడ్పాటును గుర్తు చేసుకుంటూ మధుర స్మృతులను నెమరువేసుకున్నారు. పలువురు పాత స్నేహితులను స్వయంగా కలిసి శుభాకాంక్షలు తెలపగా, మరికొందరు ఫోన్ కాల్స్, వీడియో కాల్స్, సోషల్ మీడియా వేదికల ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. "స్నేహమేరా జీవితం.. స్నేహమేరా శాశ్వతం.. స్నేహానికన్నా మిన్న లోకాన లేదురా" అనే మాటలు ప్రతి ఒక్కరి జీవితంలో అక్షర సత్యాలని పేర్కొన్నారు. రక్త సంబంధాలు లేకపోయినా జీవితాంతం నిలిచిపోయే బంధం స్నేహమని, నిజమైన స్నేహితుడు కష్టకాలంలోనే గుర్తిస్తాడని అన్నారు. సుఖాల్లో మాత్రమే కాదు, కష్టాల్లోనూ వెన్నంటే నిలిచేవాడే నిజమైన మిత్రుడని అభిప్రాయపడ్డారు.
కులాలు, మతాలు, ప్రాంతాలు, ఆర్థిక స్థితిగతులు వేరైనా స్నేహానికి అవి ఎప్పుడూ అడ్డంకులు కావని, పరస్పర విశ్వాసం, ప్రేమ, గౌరవం, ఆప్యాయతలతోనే స్నేహబంధం మరింత బలపడుతుందని తెలిపారు. సమాజంలో ఐక్యత, సోదరభావం పెంపొందించడంలో స్నేహబంధాలకు ఎంతో ప్రాధాన్యం ఉందన్నారు. మునగాల మండలంలోని పలు గ్రామాల్లో యువకులు ప్రత్యేకంగా ఫ్రెండ్‌షిప్ డే వేడుకలు నిర్వహించి కేక్ కట్ చేశారు. స్నేహితులతో కలిసి ఫొటోలు దిగుతూ, సెల్ఫీలు తీసుకుంటూ ఆ క్షణాలను చిరస్మరణీయంగా మలుచుకున్నారు. సోషల్ మీడియా వేదికల్లో పాత ఫొటోలు, వీడియోలు పంచుకుంటూ తమ అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. జీవితంలో ఎంత ఎత్తుకు ఎదిగినా స్నేహితులను మరచిపోకూడదని, ఒక మంచి స్నేహితుడు ఉంటే జీవితంలోని ఎన్నో సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనే శక్తి లభిస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు. మునగాల మండల వ్యాప్తంగా స్నేహితుల దినోత్సవం ఆప్యాయత, ఆనందం, సోదరభావం మధ్య ఘనంగా సాగింది.



## ఆదిత్య కాలనీలో ఆషాడ మాసం గోరింటాకు వేడుకలు

**దేవరకొండ నీలగిరి వార్త**



ఆషాడ మాసం మహిళలు గోరింటాకు పెట్టుకోవడం అనాదిగా వస్తున్న సాంప్రదాయం అలాంటిది దేవరకొండ పట్టణంలోని ఆదిత్య కాలనీలో మహిళలు ఆదివారం గోరింటాకును పెట్టుకొని గోరింటాకు వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ వేసవికాలంలో ఎండ వేడికి మహిళల మానవ శరీరం శాస్త్రీయంగా వేడెక్కుతుందని వర్షాకాలంలో ఆషాడ మాసం గోరింటాకు పెట్టుకోవడం వల్ల సైన్స్ పరంగా ఎంతో చల్లదనాన్ని ఇస్తుందని తద్వారా సైన్స్ పరంగా నిరూపణ అయిందని తెలిపారు. అందుకే మహిళలు ఆషాడ మాసంలో గోరింటాకు వేడుకలను జరుపుకుంటూ ప్రతి మహిళ రెండు చేతులకు గోరింటాకును పెట్టుకొని ఆనందపడతారని తెలిపారు. ఈ వేడుకలలో ఆదిత్య కాలనీ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఎర్రటి గోరింటాకుతో చేతులను చూపిస్తూ సాంప్రదాయ బద్ధంగా వేడుకలను జరుపుకున్నారు.

## లంజపల్లి బక్కమ్మ మృతికి బహుజన నాయకుల ఘన నివాళులు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 2**



మునగాల:బహుజన నాయకులు మునగాల మండల కేంద్రానికి చెందిన లంజపల్లి కోటయ్య, మాతృమూర్తి శ్రీమతి లంజపల్లి బక్కమ్మ, పరమపదించడం అత్యంత విషాదకరమని పలువురు బహుజన నాయకులు పేర్కొన్నారు,వారి భౌతికకాయానికి నివాళులర్పించిన సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ,శ్రీమతి బక్కమ్మ, విలువలతో కూడిన ఆదర్శ జీవితాన్ని గడిపి,కుటుంబానికి ధైర్యాన్ని,సమాజానికి మంచి విలువలను అందించిన గొప్ప మాతృమూర్తిగా నిలిచారని కొనియాడారు,
ఆమె మరణం కుటుంబ సభ్యులకు మాత్రమే కాకుండా,బహుజన సమాజానికి కూడా తీరని లోటని పేర్కొంటూ, దివంగతురాలి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు,అలాగే
ఈవిషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు శ్రీ లంజపల్లి కోటయ్య,వారి కుటుంబ సభ్యులకు ప్రసాదించాలని ఆకాంక్షించారు,ఈకార్యక్రమంలో ఎమ్మెస్ పి జిల్లానాయకులు కొత్తపల్లి అంజయ్య మాదిగ,బీఎస్పీ కోదాడ నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ మాతంగి యేసుబాబు,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పాతకోట్ల నాగరాజు మాదిగ,బహుజననాయకులు కత్తి నాగబాబు, దారా వెంకన్న,దారా శ్రీను, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు,బహుజన ఉద్యమ నాయకులు, కార్యకర్తలు,గ్రామస్థులు తదితరులు పాల్గొని దివంగత శ్రీమతి లంజపల్లి బక్కమ్మ గారికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు,
ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ,శ్రీమతి లంజపల్లి బక్కమ్మ, జీవితం భావితరాలకు ఆదర్శప్రాయమని,వారి సేవలు,విలువలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని పేర్కొన్నారు,అనంతరం రెండు నిమిషాల మౌనం పాటించి లంజపల్లి బక్కమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## వేములూరులో వైభవంగా శ్రీ శ్రీ శ్రీ వేములమ్మ ఆషాఢ సారె మహోత్సవం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**





కొవ్వూరు : కొవ్వూరు మండలం వేములూరు గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ వేములమ్మ అమ్మవారికి ఆషాఢ మాసం సందర్భంగా ఆదివారం భక్తులు ఆషాఢ సారెను అత్యంత వైభవంగా సమర్పించారు. అమ్మవారి అత్తింటి వారైన కొటికలపూడి కుటుంబీకులు, పుట్టింటి వారైన బలుసు కుటుంబీకుల సమక్షంలో ఈ వేడుక కన్నులపండువగా సాగింది. అమ్మవారికి సమర్పించేందుకు రకరకాల మిఠాయిలు, పండ్లను ప్రత్యేకంగా ట్రాక్టర్‌పై ఉంచి కోలాటంతో గ్రామంలో భారీ ఊరేగింపు నిర్వహించారు. కొటికలపూడి అబ్రహం లింకన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి నీరాజనాలు అర్పించారు. ఊరేగింపులో చిన్నారులు ప్రదర్శించిన కోలాట నృత్యాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. మంగళ వాయిద్యాల నడుమ సాగిన ఈ గ్రామోత్సవం అనంతరం వేములమ్మ ఆలయానికి చేరుకుని అమ్మవారికి భక్తిశ్రద్ధలతో సారెను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## గోదావరి వరద ఉధృతి: నీటమునిగిన కొవ్వూరు గోష్పాదక్షేత్రం అప్రమత్తమైన యంత్రాంగం

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**



కొవ్వూరుగోదావరి నదిలో వరద ఉధృతి క్రమంగా పెరుగుతుండటంతో కొవ్వూరులోని గోష్పాదక్షేత్రం జలదిగ్బంధంలో చిక్కుకుంది. క్షేత్రంలోని ఆలయాల చుట్టూ భారీగా నీరు చేరడంతో నిత్య పూజా కార్యక్రమాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. భక్తులు ఎవరూ ఆలయాల వైపు వెళ్లకుండా పోలీసులు పహారా కాస్తున్నారు. దీంతో దూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు బయటి నుంచే తమ ఇష్టదైవాలను దర్శించుకుని నిరాశతో వెనుదిరుగుతున్నారు. సోమవారం నాటికి వరద ఉధృతి మరింత ప్రమాదకర స్థాయికి చేరే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ఎవరూ నదిలోకి దిగ వద్దని హెచ్చరికలు జారీ చేశారు.వరద ముప్పు పొంచి ఉన్న కొవ్వూరు మండలం మద్దూరు లంక, పల్లిపాలెం ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అధికార యంత్రాంగం చర్యలు చేపట్టింది. తహసిల్దార్ ఎం. దుర్గాప్రసాద్ వెల్లడించిన వివరాల ప్రకారం.. ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఆయా ప్రాంతాల నివాసితులను మద్దూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పునరావాస కేంద్రానికి తరలించారు. ఇప్పటివరకు ఈ రెండు గ్రామాల నుంచి మొత్తం 17 కుటుంబాలకు చెందిన 39 మందిని నిరాశ్రయులను ఈ కేంద్రానికి చేర్చినట్లు అధికారులు తెలిపారు. బాధితులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వసతితో పాటు నాణ్యమైన ఆహారాన్ని కూడా అందజేస్తున్నామని, పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని అధికారులు పేర్కొన్నారు.

# ఇంటింటికీ టీడీపీకి విశేష స్పందన

**ఏడో రోజుకు చేరిన 'ఇంటింటికీ టీడీపీ' కార్యక్రమం**

**17.61 లక్షల ఇళ్లను సందర్శించిన కూటమి శ్రేణులు**

**ప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరించిన నాయకులు**

**పురోగతిపై సమీక్ష నిర్వహించిన పార్టీ నాయకత్వం**

అమరావతి, ఆగస్టు 2 : అధికార కూటమిలోని తెలుగుదేశం పార్టీ చేపట్టిన 'ఇంటింటికీ టీడీపీ -- రెండు ఏళ్ల నమ్మకం, అభివృద్ధి--సంక్షేమం' కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ఉత్సాహంగా కొనసాగుతోంది. ఏడో రోజైన ఆదివారం కూడా ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించినట్లు పార్టీ నాయకత్వం తెలిపింది. కార్యక్రమం ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 17,61,197 ఇళ్లను సందర్శించి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించినట్లు వెల్లడించింది.



ఆదివారం సెలవు రోజు అయినప్పటికీ రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు. ఒక్కరోజే రాష్ట్రవ్యాప్తంగా 3,01,197 ఇళ్లను సందర్శించినట్లు పార్టీ పేర్కొంది. రైతు సంక్షేమం, మహిళా సాధికారత, యువతకు ఉపాధి అవకాశాలు, మౌలిక వసతుల అభివృద్ధి, పారదర్శక పాలన వంటి అంశాల్లో ప్రభుత్వం సాధించిన పురోగతిని ప్రజలకు వివరించినట్లు తెలిపింది.దవివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిదారులకు అందిన ప్రయోజనాలను గణాంకాలతో సహా ప్రజలకు వివరిస్తున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. ప్రభుత్వ పనితీరుపై ప్రజల అభిప్రాయాలను కూడా తెలుసుకుంటూ, వారి సూచనలను నమోదు చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రజలకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై పూర్తి అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. కార్యక్రమ పురోగతిపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆదివారం జిల్లా అధ్యక్షులు, పార్లమెంట్ అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతి ఇంటికి చేరుకుని ప్రభుత్వ విజయాలను సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని దిశానిర్దేశం చేశారు. సెలవు రోజు కూడా కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నాయకులు, కార్యకర్తలను అభినందిస్తూ ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ సాంకేతిక పరిజ్ఞానం ద్వారా కార్యక్రమాన్ని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు పార్టీ తెలిపింది. నియోజకవర్గాల వారీగా పురోగతిని సమీక్షిస్తూ అవసరమైన సూచనలు చేస్తున్నారని వెల్లడించింది. ప్రజల నుంచి వస్తున్న సానుకూల స్పందన ప్రభుత్వంపై ఉన్న విశ్వాసానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నట్లు పార్టీ వివరించింది. ప్రతి ఇంటికీ చేరుకుని ప్రభుత్వ పనితీరు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలని పార్టీ శ్రేణులకు నారా లోకేశ్ పిలుపునిచ్చినట్లు పేర్కొంది. ప్రభుత్వం, ప్రజల మధ్య వారధిగా ఈ కార్యక్రమం కొనసాగుతోందని, రాష్ట్రవ్యాప్తంగా ఇదే ఉత్సాహంతో ముందుకు తీసుకెళ్తామని టీడీపీ నాయకత్వం వెల్లడించింది.



# అవయవ దానంపై అవగాహన పెంచాలి

**విశాఖలో అవయవ దాన అవగాహన సదస్సులో మంత్రి సత్యకుమార్ యాదవ్**

విశాఖపట్నం, ఆగస్టు 2 : విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన అవయవ దాన అవగాహన సదస్సులో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అవయవ దానం ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని ఆయన నొక్కిచెప్పారు. మంత్రి మాట్లాడుతూ, అవయవ దానం మహోన్నతమైన మానవతా సేవ అని పేర్కొన్నారు. ఒక అవయవ దాత ఏకంగా ఎనిమిది మంది జీవితాల్లో వెలుగులు నింపగలడని, సమాజంలోని ప్రతి ఒక్కరూ అవయవ దానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ అంశంపై విస్తృతంగా అవగాహన పెంచాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 5,900 మంది అవయవ మార్పిడి కోసం ఎదురుచూస్తున్నారని మంత్రి తెలిపారు. 2025లో 93 మంది దాతల ద్వారా 301 అవయవ మార్పిడి శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించగా, 2026లో ఇప్పటివరకు 57 మంది దాతల ద్వారా 180 మందికి పునర్జన్మ లభించిందని వెల్లడించారు.

అవయవ మార్పిడి సేవలను మరింత విస్తరించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ కేంద్రాల సంఖ్యను 3 నుంచి 9కు పెంచి, మరింత మందికి నాణ్యమైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. అవయవ దానం ద్వారా అనేక కుటుంబాల్లో కొత్త ఆశలు చిగురిస్తాయని మంత్రి అన్నారు. ఈ గొప్ప సేవలో యువత, స్వచ్ఛంద సంస్థలు, వైద్యులు, సామాజిక సంస్థలు చురుకుగా పాల్గొని ప్రజల్లో అవగాహన పెంచాలని కోరారు. ఈ సదస్సులో వైద్య నిపుణులు, అవయవ దాన సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అవయవ దానంపై ప్రజల్లో చైతన్యం పెంపొందించేందుకు ప్రభుత్వం మరిన్ని కార్యక్రమాలు చేపడుతుందని మంత్రి తెలిపారు.

## పెన్షన్ల పంపిణీలో మంత్రి నారాయణ

నెల్లూరు, ఆగస్టు 2 (డిజైనర్ టెక్ గురు ప్రతినిధి): నెల్లూరు నగరంలోని 4వ డివిజన్ దీనదయాళ్ నగర్‌లో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఆదివారం ఇంటింటికీ వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను కలిసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజా సంక్షేమంతో పాటు ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. దీనదయాళ్ నగర్‌లో పెండింగ్‌లో ఉన్న రహదారి పనులను వేగవంతం చేసి, రెండు నెలల్లో ఎండ్-టు-ఎండ్ రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమాజంలోని ప్రతి వర్గానికి గౌరవప్రదమైన జీవనం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. మానవతా దృక్పథంతో ట్రాన్స్‌జెండర్ సోదరసోదరీమణులకు ఇళ్లను కేటాయించడం ప్రభుత్వం సామాజిక న్యాయానికి ఇస్తున్న ప్రాధాన్యానికి నిదర్శనమని అన్నారు. ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా అర్హులైన ప్రతి లబ్ధిదారుకు సంక్షేమ ఫలాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు. పేదలు, వృద్ధులు, దివ్యాంగులు, ఇతర అర్హుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు.


# రిటైర్ అయిన రహానేకు బీసీసీఐ నుంచి ప్రతి నెలా ఎంత పెన్షన్, బెనిఫిట్స్ తెలిస్తే షాకే

భారత టెస్ట్ జట్టు మాజీ వైస్ కెప్టెన్, స్టార్ బ్యాటర్ అజింక్య రహానే ఇటీవల అంతర్జాతీయ క్రికెట్‌లోని అన్ని ఫార్మాట్ల నుంచి సంన్యాసం తీసుకుంటున్నట్లు ప్రకటించాడు. ఒక ప్రత్యేక వీడియోను షేర్ చేస్తూ క్రీడాకారుడిగా తన మైదాన ప్రయాణాన్ని ముగిస్తున్నానని వెల్లడించాడు. అయితే క్రికెట్‌తో తన అనుబంధం ఇక్కడితో ముగిసిపోలేదని, తన సుదీర్ఘ అనుభవాన్ని, నేర్చుకున్న పాఠాలను యువ ఆటగాళ్లకు నేర్పిస్తూ క్రికెట్ రంగానికి సేవ చేస్తానని ఆయన పేర్కొన్నాడు. రిటైర్మెంట్ పొందిన ఆటగాళ్ల కోసం బీసీసీఐ నిర్వహిస్తున్నస్పెషల్ వెల్ఫేర్ స్కీమ్‌లో రహానే అత్యున్నత హైయెస్ట్ కేటగిరీ కిందకు వస్తాడు. ఆటగాళ్లకు పెన్షన్ నిధులు బీసీసీఐకి ఎక్కడి నుంచి వస్తాయి?క్రికెటర్లకు ఇచ్చే పెన్షన్ల కోసం బీసీసీఐ వద్ద ఒక ప్రత్యేక సంక్షేమ వ్యవస్థ ఉంది. ప్లాటినం జూబ్లీ కార్పస్ ఫండ్, ప్రత్యేక వెల్ఫేర్ ఫండ్ ద్వారా బీసీసీఐ ఈ నిధులను సేకరిస్తుంది. ముఖ్యంగా ఐపీఎల్ ప్లేఆఫ్ మ్యాచ్‌లు, టికెట్ల విక్రయాల ద్వారా వచ్చే ఆదాయంలో కొంత భాగాన్ని ఈ ఫండ్‌కు కేటాయిస్తారు. రిటైర్ అయిన మాజీ ఆటగాళ్ల ఆర్థిక పరిస్థితి బాగుండాలని, వారి భవిష్యత్తుకు భరోసా ఇవ్వాలనే ఉద్దేశంతో బీసీసీఐ ఈ పథకాన్ని ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోంది.రహానేకు ప్రతినెలా ఎంత పెన్షన్ వస్తుంది?బీసీసీఐ ప్రస్తుత పాలసీ ప్రకారం.. భారత్ తరఫున 25 లేదా అంతకంటే ఎక్కువ టెస్టు మ్యాచ్‌లు ఆడిన ఆటగాళ్లకు నెలకు రూ. 70,000 చొప్పున జీవితకాల పెన్షన్ లభిస్తుంది. రహానే తన కెరీర్‌లో ఏకంగా 85 టెస్టు మ్యాచ్‌లు ఆడాడు. దీనితో పాటు 90 వన్డేలు, 20 టీ20 మ్యాచ్‌లలో భారత్‌కు ప్రాతినిధ్యం వహించాడు. అందువల్ల ఆయనకు ప్రతి నెలా రూ. 70,000 పెన్షన్ ఖాతాలో జమ అవుతుంది. కాగా రహానే




ముంబై రంజీ జట్టుకు కెప్టెన్‌గా ఉన్నందున ముంబై క్రికెట్ అసోసియేషన్ నుంచి కూడా పెన్షన్ పొందే అర్హత ఉంది. కానీ నిబంధనల ప్రకారం బీసీసీఐ లేదా స్టేట్ అసోసియేషన్ రెండింటిలో ఏదో ఒకదాని నుంచే పెన్షన్ ఎంచుకోవాల్సి ఉంటుంది. రహానే బీసీసీఐ పెన్షన్‌నే ఎంచుకునే అవకాశం ఉంది. పెన్షన్‌పై ఉన్న ముఖ్యమైన నిబంధన ఏమిటి?రహానేకు లభించే ఈ జీవితకాల పెన్షన్‌పై ఒక కీలకమైన షరతు ఉంది. ఒకవేళ రహానే భవిష్యత్తులో బీసీసీఐలో లేదా జాతీయ జట్టులో జీతం లభించే ఏదైనా అధికారిక పదవిని (ఉదాహరణకు కోచ్, సెలెక్టర్ వంటివి) చేపడితే, ఆయనకు వచ్చే నెలవారీ పెన్షన్ నిలిపివేస్తారు. మళ్లీ ఆ పదవి నుంచి తప్పుకున్న వెంటనే పెన్షన్ పునరుద్ధరిస్తారు. రహానే తన రిటైర్మెంట్ పోస్ట్‌లో భవిష్యత్తులో కోచింగ్ వైపు వెళ్లే ఆలోచన ఉందనే

# అన్‌క్లెయిమ్ డబ్బును వడ్డీతో ఎలా పొందాలో తెలుసా?




షనల్ పెన్షన్ సిస్టమ్ (ఛీూఎర్‌వఎ)లో పెట్టుబడి పెట్టిన లక్షలాది మంది ఖాతాదారులకు ఒక ముఖ్యమైన సూచన వెలువడింది. గతంలో చేసిన కానీ ఖాతాలో జమ కాని కాంట్రిబ్యూషన్లు ఉన్నా, అవి శాశ్వతంగా కోల్పోయినట్లుకాదని నిపుణులు చెబుతున్నారు. అర్హులైన వారు నిర్దిష్ట ప్రక్రియ ద్వారా వాటిని తిరిగి పొందే అవకాశం ఉందని స్పష్టం చేస్తున్నారు. ఈ ప్రక్రియను పర్యవేక్షిస్తున్న పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్మెంట్ అథారిటీ 'సబ్‌స్క్రైబర్స్ పెన్షన్ కాంట్రిబ్యూషన్ ప్రొటెక్షన్ అకౌంట్' () అనే ప్రత్యేక భద్రతా ఖాతాను నిర్వహిస్తోంది. ఇందులో సబ్‌స్క్రైబర్ చెల్లించినప్పటికీ (పర్మనెంట్ రిటైర్మెంట్ అకౌంట్ నంబర్)కు జమ కాని నిధులు నిల్వ ఉంటాయి. సృష్టించకపోవడం, సిస్టమ్ లోపాలు లేదా మధ్యవర్తుల సమస్యలు వంటి కారణాల వల్ల ఈ పరిస్థితి ఏర్పడుతుంది.సాధారణంగా క్లెయిమ్ చేయని నిధులు 7 సంవత్సరాల తర్వాత కు బదిలీ అవుతాయి. అయితే కొన్ని సందర్భాల్లో మధ్యవర్తి అంతరాయం వల్ల ముందుగానే కూడా బదిలీ కావచ్చు. ముఖ్యంగా లేదా అగ్రిగేటర్ ద్వారా చెల్లించిన మొత్తాలు ఖాతాలో కనిపించకపోతే, సబ్‌స్క్రైబర్లు క్లెయిమ్‌కు అర్హులవుతారు. క్లెయిమ్ ప్రక్రియలో భాగంగా, నిర్దేశిత ఫారం మరియు చెల్లింపు రుజువులను సమర్పించాలి. ఈ క్లెయిమ్‌నుకి నేరుగా లేదా సంబంధిత మధ్యవర్తి ద్వారా దాఖలు చేయవచ్చు. లోకి బదిలీ అయిన తేదీ నుంచి 25 సంవత్సరాల వరకు ఈ అవకాశం అందుబాటులో ఉంటుంది. ధృవీకరణ అనంతరం, అసలు మొత్తం మాత్రమే కాకుండా వర్తించే వడ్డీతో కూడిన మొత్తం నేరుగా బ్యాంక్ ఖాతాలో జమ అవుతుంది.

# కేవలం రూ.50 వేలు ఖర్చు పెడితే చాలు నెలకు రూ.60 వేల సంపాదన.



వ్యాపారం అంటే లక్షలు, కోట్లతో కూడుకున్న పని అని చాలామంది పొరపాటు పడుతుంటారు. మీరు బిజినెస్ స్టార్ట్ చేయాలంటే లక్షలు, కోట్లు అవసరం లేదు. తక్కువ పెట్టుబడితో మొదలుపెట్టగలిగే వ్యాపారాలు చాలానే ఉన్నాయి. మీ దగ్గర రూ.50 వేలు ఉన్నా మంచి వ్యాపారం ప్రారంభించి అధిక ఆదాయం పొందవచ్చు. సరైన ప్లానింగ్ తెలివి, హార్డ్ వర్డ్ చేసే తత్వం ఉంటే బాగా డబ్బులు సంపాదించవచ్చు. బిజినెస్ స్టార్ట్ చేసిన తక్కువ సమయంలోనే డబ్బులు మీ చేతిలోకి వస్తాయి. రూ.50 వేలలో మొదలుపెట్టగలిగే ఐదు బెస్ట్ బిజినెస్‌ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

హోమ్ ఫుడ్ బిజినెస్

ఫుడ్ బిజినెస్ చేయాలంటే రూమ్ అవసరం లేదు. కేవలం మీ వంటిట్లోనే ఆహార పదార్థాలు వండి విక్రయించవచ్చు. ఆఫీసులకు వెళ్లే ఉద్యోగులు, విద్యార్థులకు మీరు విక్రయించి డబ్బులు సంపాదించవచ్చు. రోజుకు మీరు 30 నుంచి 50 మందికి అందించినా నెలకు రూ.60 వేల వరకు సంపాదించవచ్చు. ఖర్చులు పోను మీకు రూ.30 వేల వరకు మిగులుతాయి. అయితే కిరాణా సరుకులకు రూ.15 వేలు, ప్యాకింగ్ మెటీరియల్స్‌కు రూ.10 వేలు, డెలివరీ రూ.15 వేలు ఖర్చు అవుతుంది. ఇక వంట పాత్రలకు రూ.10 వేలు అవుతుంది. రూ.50 వేల ఖర్చుతో మీరు ఈ వ్యాపారం స్టార్ట్ చేయవచ్చు.

ఇక మొబైల్ యాక్సెసరీస్ విక్రయం

మొబైల్ ఛార్జర్లు, ఇయర్ ఫోన్లు, పవర్ బ్యాంక్, టెంపర్డ్ గ్లాస్ వంటివి విక్రయించడం ద్వారా మంచి ఆదాయం పొందవచ్చు. ఎక్కువగా విక్రయాలు జరిగితే నెలకు రూ.25 నుంచి రూ.40 వేల వరకు మీరు సంపాదించవచ్చు. స్టాక్ ఖర్చు రూ.35 వేలు, షెల్ఫ్ రూ.10 వేలు, ప్రచారానికి రూ.5 వేలు ఖర్చు అవుతుంది.

ప్రింటింగ్, జిరాక్స్

జూరాక్స్, లామినేషన్, కలర్ ప్రింట్, స్పైరల్ బైండింగ్ వంటి వాటి ద్వారా మీరు డబ్బులు సంపాదించవచ్చు. స్కూల్స్, కాలేజీలు, ఆఫీసుల దగ్గర మీరు ఈ వ్యాపారం స్టార్ట్ చేస్తే డబ్బులు ఎక్కువగా వస్తాయి. నెలకు రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకు సంపాదించవచ్చు. ప్రింటర్‌కు రూ.20 వేలు, కంప్యూటర్ రూ.20 వేలు, పేపర్, ఇంక్ రూ.10 వేలు ఖర్చు అవుతుంది.

నేచురల్ ప్రొడక్ట్స్ అమ్మకం

రాగి పిండి, కారం పొడి, సజ్జ పిండి, పసుపు, ఆర్గానిక్ బెల్లం, కోల్డ్ ప్రెస్డ్ ఆయిల్ వంటి వాటివి విక్రయించే ఆదాయ పొందవచ్చు.

# కోహ్లీ, అభిషేక్ తర్వాత ఈషాన్..

భారత స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ ఈషాన్ కిషన్ ఇటీవల ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో 900 రేటింగ్ పాయింట్ల మార్కును దాటి సంచలనం సృష్టించాడు. ప్రస్తుతం ఆయన 916 రేటింగ్ పాయింట్లతో టీ20 ర్యాంకింగ్స్‌లో నంబర్-1 స్థానంలో కొనసాగుతున్నాడు. జింబాబ్వే పర్యటనలో అద్భుతమైన ఫామ్‌ను కనబరిచి ఆ సిరీస్‌లో రెండవ అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలవడమే అతని రేటింగ్ ఈ స్థాయికి చేరడానికి ప్రధాన కారణం. ఈ ఘనతతో ఐసీసీ ర్యాంకింగ్స్ చరిత్రలో అత్యధిక రేటింగ్ పాయింట్లు సాధించిన టాప్-5 భారత బ్యాటర్ల జాబితాలో ఈషాన్ కిషన్ తన పేరును లిఖించుకున్నాడు.




అగ్రస్థానంలో నిలిచిన కింగ్ కోహ్లీ

ఐసీసీ ర్యాంకింగ్స్‌లో భారత్ తరఫున అత్యధిక రేటింగ్ పాయింట్లు సాధించిన బ్యాటర్‌గా విరాట్ కోహ్లీ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ఆయన తన కెరీర్ అత్యుత్తమంగా టెస్టుల్లో 937 రేటింగ్ పాయింట్లను సాధించాడు. మూడు ఫార్మాట్లలోనూ (టెస్టులు, వన్డేలు, టీ20లు) 900 కంటే ఎక్కువ రేటింగ్ పాయింట్లు సాధించిన ఏకైక భారతీయ ఆటగాడిగా విరాట్ చరిత్ర సృష్టించాడు. వన్డేలలో 911 పాయింట్లు, టీ20లలో 909 పాయింట్ల వరకు ఆయన చేరుకున్నాడు. ప్రస్తుతం టెస్టులు, టీ20లకు గుడ్ బై చెప్పిన విరాట్ కోహ్లీ, కేవలం వన్డేల్లో మాత్రమే కొనసాగుతూ 2027 ప్రపంచ కప్ సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాడు.

గవాస్కర్?ను దాటేసిన అభిషేక్ శర్మ

ఈ జాబితాలో భారత యంగ్ సెన్సేషన్ అభిషేక్ శర్మ దిగ్గజ ఆటగాడు సునీల్ గవాస్కర్‌ను దాటేసి రెండవ స్థానంలో నిలిచాడు. గవాస్కర్ తన టెస్టు కెరీర్‌లో అత్యుత్తమంగా 916 రేటింగ్ పాయింట్లు సాధించగా, అభిషేక్ శర్మ టీ20లలో ఏకంగా 931 రేటింగ్ పాయింట్లతో ఈ జాబితాలో రెండో స్థానంలో ఉన్నాడు. కొంతకాలం పాటు టీ20 నంబర్-1 బ్యాటర్‌గా రాజ్యమేలిన అభిషేక్ శర్మ, జింబాబ్వే పర్యటనలో కాస్త తడబడటంతో ప్రస్తుతం రెండో స్థానంలో కొనసాగుతున్నాడు.

# ఫ్లిప్‌కార్ట్‌లో షాపింగ్ చేస్తే నెట్‌ఫ్లిక్స్ సబ్‌స్క్రిప్షన్ ఉచితం!

మీరు తరచుగా ఫ్లిప్‌కార్ట్‌లో షాపింగ్ చేస్తుంటే, మీకోసం ఒక శుభవార్త ఉంది. ఆ కంపెనీ నెట్‌ఫ్లిక్స్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. దీని కింద ఫ్లిప్‌కార్ట్ ప్లస్ సభ్యులు ప్రతి నెలా ఒక ఉచిత నెట్‌ఫ్లిక్స్ మొబైల్ ప్లాన్‌ను పొందుతారు. దీని కోసం ఒక క్యాలెండర్ నెలలో రూ.299 లేదా అంతకంటే ఎక్కువ విలువ గల నాలుగు అర్హత గల ఆర్డర్‌లను పూర్తి చేయాల్సి ఉంటుంది. ఈ ఆఫర్ ఆగస్టు 1 నుండి ప్రారంభమవుతుంది. షాపింగ్‌తో పాటు వినియోగదారులకు అదనపు రివార్డులను అందించడమే దీని ఉద్దేశ్యం. ఈ ఆఫర్ కింద, వినియోగదారులు ఫ్లిప్‌కార్ట్, ఫ్లిప్‌కార్ట్ గ్రోసరీ, ఫ్లిప్‌కార్ట్ మినిట్స్‌లో షాపింగ్ చేయడం ద్వారా తమ అర్హత గల ఆర్డర్‌లను పూర్తి చేయవచ్చు. వినియోగదారుడు రూ.299 లేదా అంతకంటే ఎక్కువ విలువ గల నాలుగవ అర్హత గల ఆర్డర్‌ను పూర్తి చేసిన వెంటనే, వారు ఎటువంటి అదనపు చెల్లింపు లేకుండా ఫ్లిప్‌కార్ట్ యాప్ ద్వారా 30 రోజుల పాటు నెట్‌ఫ్లిక్స్ మొబైల్ ప్లాన్‌ను పొందుతారు.



అంటే, నెట్‌ఫ్లిక్స్ మొబైల్ ప్లాన్‌ను అన్‌లాక్ చేయడానికి ఒక సభ్యుడు నెలకు కనీసం రూ. 1,196 కొనుగోలు చేయాల్సి ఉంటుంది. అయితే ప్రతి ఆర్డర్ విలువ కనీసం రూ. 299 ఉండాలనేది షరతు. ఇది నెట్‌ఫ్లిక్స్ సబ్‌స్క్రిప్షన్‌ను విడిగా కొనుగోలు చేయడం కాదు, నిర్దేశించిన కొనుగోలు లక్ష్యాన్ని చేరుకున్న తర్వాత మాత్రమే ఈ ప్రయోజనం లభిస్తుంది.ప్రతి నెలా లక్ష్యాన్ని పూర్తి చేయాల్సి ఉంటుంది. ఈ సౌకర్యం కేవలం ఒక్కసారి మాత్రమే అందుబాటులో ఉండదు. వినియోగదారుడు వచ్చే నెలలో ఉచిత నెట్‌ఫ్లిక్స్ మొబైల్ ప్లాన్‌ను పొందాలనుకుంటే, వారు అదే నెలలో మళ్లీ రూ. 299 లేదా అంతకంటే ఎక్కువ విలువ గల నాలుగు అర్హత గల ఆర్డర్‌లను పూర్తి చేయాల్సి ఉంటుంది. అంటే ఈ రివార్డును ప్రతి నెలా మళ్లీ సంపాదించుకోవాల్సి ఉంటుంది.

# పాండ్యా బ్రదర్స్ మళ్లీ కలిసిపోయారా

భారత క్రికెట్‌లో అత్యంత ప్రజాదరణ పొందిన అన్నదమ్ముల జోడీలలో హార్దిక్ పాండ్యా, కృణాల్ పాండ్యా ముందుంటారు. మైదానంలోనైనా, బయటనైనా వీరు ఎప్పుడు కలిసి కనిపించినా అభిమానుల్లో తీవ్ర ఆసక్తి నెలకొంటుంది. అయితే గత కొన్ని నెలలుగా వీరిద్దరి మధ్య విభేదాలు వచ్చాయని, అసలు మాట్లాడుకోవడం లేదంటూ రకరకాల రూమర్లు ప్రచారంలో ఉన్నాయి. ఈ క్రమంలోనే తాజాగా వీరిద్దరూ ముంబై ఎయిర్‌పోర్ట్‌లో కలిసి నవ్వుతూ మాట్లాడుకుంటున్న ఒక వీడియో సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయింది. దీంతో అన్నదమ్ములిద్దరూ తమ విభేదాలను మరచి మళ్లీ కలిసిపోయని ఫ్యాన్స్ భావించారు.వైరల్ వీడియో వెనుకున్న అసలు నిజం ఇదేఅయితే ఈ వైరల్ వీడియో వెనుకున్న అసలు నిజం వేరే ఉంది. నెట్టింట చక్కర్లు కొడుతున్న ఆ క్లిప్ ఇటీవల తీసింది కాదని, అది చాలా పాత వీడియో అని తేలింది. ఎవరో అభిమాని పాత వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేయడంతో అది కాస్తా ఇటీవల జరిగిందేమోనని నెటిజన్లు భ్రమపడ్డారు. కాబట్టి హార్దిక్, కృణాల్ మళ్లీ కలిసిపోయారని




చెప్పడానికి ఈ వీడియో ఎలాంటి ఆధారం కాదు. వీరిద్దరి ప్రస్తుత సంబంధాల గురించి స్పష్టమైన సమాచారం ఏదీ అందుబాటులో లేదు.అసలు హార్దిక్ -- కృణాల్ మధ్య ఏం జరిగింది?కొద్ది నెలల క్రితం భారత జట్టు టీ20 ప్రపంచకప్ గెలిచిన సమయంలో కృణాల్ పాండ్యా తన సోదరుడైన హార్దిక్‌కు కనీసం శుభాకాంక్షలు కూడా చెప్పకపోవడంతో వీరి మధ్య విభేదాలు ఉన్నాయనే వార్తలు బలంగా వినిపించడం మొదలైంది. హార్దిక్ పాండ్యా, నటాషా స్టాన్‌కోవిచ్ విడాకుల విషయంలో కుటుంబంలో వచ్చిన విభేదాలే దీనికి కారణమని కొన్ని కథనాలు పేర్కొన్నాయి. మరికొన్ని నివేదికల ప్రకారం.. హార్దిక్ తన వ్యక్తిగత జీవితంపై దృష్టి పెట్టడం వల్లే అందరికీ కొద్దిగా దూరంగా ఉంటున్నాడని తెలుస్తోంది.

# ముంబయి సిద్ధివినాయక ఆలయంలో ఏటా రూ.18కోట్ల విరాళాల చోరీ!

**మహారాష్ట్ర :** నవనిర్మాణ్ సేన అధినేత రాజ్ ఠాక్రే చేసిన ఆరోపణలు ఆ రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారాన్ని రేపుతున్నాయి. ముంబయి లోని ప్రసిద్ధ సిద్ధివినాయక ఆలయంలో ఏటా దాదాపు రూ. 18 కోట్ల విరాళాల సొమ్ము చోరీకి గురవుతోందని రాజ్ ఠాక్రే ఆరోపణలు చేశారు. శనివారం ఎంఎన్ఎస్ విద్యార్థి విభాగం మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా ఇటీవల 'నీట్' పరీక్షల్లో జరిగిన అక్రమాలకు నిరసనగా ముంబయిలో జరిగిన విద్యార్థి ఆందోళనలో పాల్గొని ధైర్యసాహసాలు ప్రదర్శించిన యువ తను సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాజ్ ఠాక్రే చేసిన కామెంట్స్ సంచలనంగా మారా యి. దేశంలోని ప్రముఖ దేవాలయాల్లో జరుగ ుతున్న అక్రమాలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అయోధ్యా రాముని ఆలయం చోరీ కేసుపై కూడా రాజ్ ఠాక్రే స్పందించారు. అయోధ్య రామ్ మందిరంలోనూ రూ. 1,400 కోట్లు చోరీకి గురయ్యాయని ఆరోపించారు. పవిత్రమైన దేవాలయాలకు కూడా రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ముంబయిలోని సిద్ధి వినాయక ఆలయంలో కూడా భారీ ఎత్తున విరాళాల చోరీ జరిగినట్లు చెప్పారు. ఈ అంశాలపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించాలని ఆయన డిమాండ్



చేశారు.'జన్ జీ'పై ప్రశంసలు- ఆ నటులపై విమర్శకులు'జన్ జీ' తరం చైతన్యాన్ని రాజ్ ఠాక్రే ప్రశంసించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అలాగే, ప్రముఖ నటులు వివేక్ ఒబెరాయ్, ఆర్. మాధవన్‌పై తీవ్రస్థాయిలో స్పందించారు. దేశంలో గొప్ప అభివృద్ధి జరుగుతోందని, ప్రధాని నాయకత్వంపై పూర్తి నమ్మకం ఉందని ప్రకటనలు ఇచ్చే వారు విదేశాల్లో ఎందుకు ఉంటున్నారని ప్రశ్నించారు. కొందరు కళాకాం ుాలు తమ కుటుంబాలతో దుబాయ్‌లో ఉంటూ, కేవలం సినిమాల షూటింగ్‌ల కోసం ఇండి యాకు వచ్చి, సంపాదించిన డబ్బుతో మళ్లీ దుబా య్ వెళ్లిపోతున్నారని ఎద్దేవా చేశా రు."వేలాది మంది పారిశ్రామి ుకవేత్తలు శాశ్వతంగా విదేశాలకు వెళ్లిపోయారు. చాలామంది అక్కడి నుంచే దేశ అభివృద్ధి గురించి మాట్లాడుతుంటారు. భారత్‌పై, ఇక్కడి నాయకత్వంపై వారికి అంత నమ్మకం ఉంటే, వారు విదేశాల్లో ఎందుకు స్థిరపడ్డారు? కొందరు కళాకారులు కుటుంబంతో కలిసి దుబాయ్‌లో నివసిస్తున్నారు, పని కోసం భారతదేశానికి వచ్చి సినిమాలు చేసి, డబ్బు సంపాదించి మళ్లీ దుబాయ్ తిరిగి వెళ్తున్నారు. పైగా దేశంలో అంతా బాగుందని చెబుతున్నా రు."- రాజ్ ఠాక్రే, మహారాష్ట్ర నవనిర్మాణ్ సేన అధినేత'నీట్' పరీక్ష వివాదం అనేది విద్యార్థులు రోడ్లపైకి రావడానికి ఒక కారణం మాత్రమే అని అన్నారు. ప్రస్తుతం వాతావరణం పట్ల యువత తీవ్ర నిరాశ, ఆందోళనతో ఉన్నారని పేర్కొన్నారు. జంతర్ మంతర్ వద్ద న్యాయమైన డిమాండ్లతో ఆందోళన చేసిన విద్యార్థులపై లాఠీఛార్జ్ చేయించిన అధికారులు, నాయకులు ఎప్పుడు క్షమాపణలు చెబుతారని నిలదీశారు.ట్రస్టీల లేఖతో బయటపడ్డ దొంగతనంరాజ్ ఠాక్రే తన ఆరోపణలకు మద్దతుగా ఒక లేఖను బహిరంగంగా చదివి వినిపించారు. సిద్ధివినాయక ఆలయానికి చెందిన ఎనిమిది మంది ట్రస్టీలు మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ శిందే రాసిన లేఖను చదివి వినిపించారు. సిద్ధవినాయక ఆలయంలో పనిచేసే కొందరు ఉద్యోగులు హుండీ నుంచి క్రమం తప్పకుండా డబ్బులు దొంగిలిస్తుండగా ఆలయ ట్రస్టీల అప్రమత్తతో పట్టుబడ్డారని తెలిపారు. ఈ చోరీ వ్యవహారం బయటపడకముందు ఆలయానికి వారానికి రూ. 50 లక్షల కంటే తక్కువ విరాళాలు వచ్చేవని ఆయన పేర్కొన్నారు. దొంగతనాన్ని కనిపెట్టి అడ్డుకున్న తర్వాత వారానికి విరాళాలు ఏకంగా రూ. 1.5 కోట్లకు పెరిగినట్లు చెప్పారు. ట్రస్టీల లేఖ ఆధారంగా ఏటా రూ. 18 కోట్ల భారీ మొత్తం పక్కదారి పట్టిందని ఠాక్రే (శిందే స్పందించారు. వ్యవహరించిన తొమ్మిది మంది ఉద్యోగులను అరెస్టు చేశామని తెలిపారు. చట్టపరంగా వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు. ఆలయ ట్రస్ట్ తీసుకున్న పారదర్శక చర్యల వల్లే ఆదాయం పెరిగిందని ఆయన చెప్పారు. రెండేళ్ల క్రితం రూ. 114 కోట్లుగా ఉన్న ఆలయ వార్షిక ఆదాయం ప్రస్తుతం రూ. 182 కోట్లకు పెరిగిందని వివరించారు.

## బీజేపీలో ఎక్కువ మంది చందా దొంగలే



**అయోధ్య:** అయోధ్యలోని రామమందిరానికి సంబంధించిన విరాళాల చోరీ ఆరోపణల వ్యవహారంలో బీజేపీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది కాంగ్రెస్. ఆ పార్టీలో ఉన్నవారందరూ చందా దొంగలు కాకపోవచ్చు కానీ, ఎక్కువ మంది కచ్చితంగా అధికార పార్టీలోనే ఉన్నారని పేర్కొంది. రామమందిరంలో జరిగిన ఆ చోరీ కేవలం విరాళాలకు మాత్రమే పరిమితం కాలేదని, ఇది శిలా పూజ సమయం నుంచే మొదలైందని ఆరోపించింది. ఈ మేరకు సీనియర్ కాంగ్రెస్ నేత ప్రమోద్ తివారీ ఆదివారం పలు వ్యాఖ్యలు చేశారు."నేను స్వయంగా అవధ్ ప్రాంతానికి చెందినవాడిని. 1985 - 1990 మధ్య కాలంలో ఉత్తర్?ప్రదేశ్ ప్రభుత్వంలో పర్యటక శాఖ మంత్రిగా పనిచేశాను. రామజన్మభూమి ఉద్యమాన్ని నేను చాలా దగ్గరుండి చూశాను. బీజేపీలో ఉన్నవారందరూ చందా దొంగలు అని నేను అనడం లేదు, కానీ ఎక్కువ చందా దొంగలు మాత్రం బీజేపీలోనే ఉన్నారు."- ప్రమోద్ తివారీ, కాంగ్రెస్ నేత"రామమందిర నిర్మాణ ఉద్యమం జరుగుతున్నప్పుడు రామ్ లల్లా హమ్ ఆయేంగే; మందిర్ వహీం బనాయేంగే' (రామలల్లా, మేము వస్తాం- అక్కడే మందిరాన్ని నిర్మిస్తాం) అనేది నినాదంగా ఉండేది. ఆ తర్వాత ఉత్తర్‌ప్రదేశ్‌లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడినప్పుడు, మందిరం ఎప్పుడు నిర్మిస్తారని నేను అడిగాను. దానికి బీజేపీ అధికారంలోకి వచ్చినప్పుడని సమా ధానం వచ్చింది" అని ఆయన చెప్పారు.'ఆలయం నిర్మించాలని బీజేపీ ఎప్పుడూ కోరుకో లేదు'"కేంద్రంలో అటల్ బిహారీ వాజ్‌పేయీ ప్రభుత్వం ఏర్పడినప్పుడు, నేను మళ్లీ అదే ప్రశ్న అడిగా ను. అప్పుడు 'ప్రస్తుతానికి వేచి చూడండి' అని సమాధానం వచ్చింది. అసలు నిజం ఏమిటంటే - అయోధ్యలో రామమందిరం నిర్మించాలని బీజేపీ ఎప్పుడూ కోరుకోలేదు. కేవలం రామమందిర సమస్యను సజీవంగా ఉంచాలని మాత్రమే భావించింది" అని ఆరోపించారు. మరో నిజమేమిటంటే బీజేపీ రామమందిరాన్ని నిర్మించలేదని, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నిర్మాణం జరిగిందని అన్నా రు. అయితే రామమందిర నిర్మాణ సమయంలోనే లోక్‌సభ ఎన్నికలు జరిగాయని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మందిరం కంటే ఎన్నికలే ముఖ్యమయ్యాయని ఆరోపించారు. ఫలితంగా, ఆయన అసంపూర్తిగా ఉన్న మందిరానికి ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారని, ఇది అశుభకరమైన చర్య అంటూ ఆయన అభిప్రాయపడ్డారు. అసలు పూజా కార్యక్రమాలను శంకరాచార్యులే నిర్వ హించి ఉండాల్సింది, వారిని ఆ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి ఆహ్వానించలేదని ఆయన అన్నారు.

## మాజీ ఎంపీని పార్టీ నుంచి బహిష్కరించిన బీఎస్పీ చీఫ్ మాయావతి




**న్యూ ఢిల్లీ :** రాజ్యసభ మాజీ ఎంపీ అశోక్ సిద్ధార్థ్‌ను బీఎస్పీ అధినేత్రి మాయవతి పార్టీ నుంచి ఆదివారం బహిష్కరించారు. పార్టీ కోఆర్డినేటర్ రణధీర్ సింగ్ బేనీవాల్‌పై కూడా బహిష్కరణ వేటు వేశారు. పార్టీ మార్గదర్శకాలను పలుమార్లు ఉల్లంఘించడం, క్రమశిక్షణారాహిత్యం కారణాలతో వారిని తొలగించారు. ఎక్స్ వేదికగా బీఎస్పీ అధినేత్రి ఈ విషయాలను వెల్లడించారు.సిద్ధార్థ్‌ను గతంలో ఒకసారి బహిష్కరించిన విషయాన్ని బీఎస్పీ చీఫ్ మాయావతి ఎక్స్ వేదికగా వెల్లడించారు. మహారాష్ట్ర అసెంబ్లీలో టికెట్ పంపిణీ విషయంలో రాష్ట్ర పార్టీ ప్రెసిడెంట్‌తో సమన్వయం చేసుకోనందుకు బహిష్కరించామని చెప్పారు. మరోసారి ఇలాంటివి జరగవని సిద్ధార్థ్ హామీ ఇవ్వడంతో పార్టీలోకి మళ్లీ అనుమతించామని అన్నారు. ఆ తరువాత పార్టీకి సంబంధించి పలు బాధ్యతలను అప్పగించామని చెప్పారు. కానీ కర్ణాటక, ఒడిశా, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లో బీఎస్పీ మార్గదర్శకాలను సిద్ధార్థ్ మళ్లీ ఉల్లంఘిచారని మాయావతి చెప్పారు. దీంతో, శనివారం ఆయనను పార్టీకి చెందిన అన్ని బాధ్యతల నుంచి తప్పించామని తెలిపారు.అయితే, సిద్ధార్థ్ మళ్లీ యూపీకి తిరిగొస్తున్నారన్న వార్తలు వ్యాపించాయని, పార్టీలో కార్యకలాపాలకు అడ్డంకులు సృష్టించేందుకు కుట్ర జరిగిందని ఆరోపించారు. కాబట్టి పార్టీ ప్రయోజనాల దృష్ట్యా తక్షణం ఆయనను పార్టీ నుంచి బహిష్కరించామని చెప్పారు. మమత మేనల్లుడు ఆకాశ్ ఆనంద్‌కు సిద్ధార్థ్ మామ అన్న విషయం తెలిసిందే.పార్టీ కోఆర్డినేటర్ బేనీవాల్‌కు కూడా క్రమశిక్షణ లేని కారణంగా పార్టీ నుంచి బహిష్కరించామని బీఎస్పీ చీఫ్ మాయావతి చెప్పారు. పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూకశ్మీర్ బాధ్యతలను గతంలో ఆయనకు అప్పగించామని అన్నారు. కానీ ఆయన పార్టీ మార్గదర్శకాలను ఉల్లంఘిస్తూ క్రమశిక్షణారాహిత్యం ప్రదర్శిస్తున్నట్టు తరచూ ఆరోపణలు వస్తున్నాయని అన్నారు. కాబట్టి, పార్టీ ప్రయోజనాలను కాపాడుకునేందుకు బేనీవాల్‌ను కూడా బహిష్కరించామని తెలిపారు.

# భారత్ ఇక ప్రజాస్వామ్యం కాదు- ఇది రెండు గుర్రాల వ్యవస్థగా మారింది

**న్యూ ఢిల్లీ :** భారత ప్రజాస్వామ్య వ్యవస్థ, పార్ల మెంట్ పని తీరు, న్యాయవ్యవస్థలపై కాంగ్రెస్ ఎంపీ మనీశ్ తివారీ సోషల్ మీడియా వేదికగా తీవ్రస్థాయిలో స్పందించారు. భారత్ ఇక ఎంతమాత్రం ప్రజా స్వామ్య దేశం కాదని, ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించే వ్యవస్థలు పూర్తిగా నిర్వీర్యమై పోయాయని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం మన దేశం కేవలం రెండు గుర్రాల వ్యవస్థగా మారిపోయిందని ధ్వజమెత్తారు. ఈమేరకు ఎక్స్‌లో ట్వీట్ చేశారు."నేడు భారత్ ప్రజాస్వామ్ దేశంగా లేదు. ప్రజాభిప్రాయాన్ని సూచించే వ్యవస్థలన్నీ నిరుపయోగంగా మారాయి. దేశం ఇప్పుడు రెండు గుర్రాల వ్యవస్థగా తయారైంది. అందులో ఒకటి స్వేచ్ఛావిహారంతో వ్యవహరిం చే నిరంకుశ కార్యనిర్వాహక వర్గం కాగా, రెం డోది మెమోరాండం ఆఫ్ ప్రొసీజర్‌తో సంబ ంధం లేకుండా తమ న్యాయమూర్తులను తామే నియమించుకునే న్యాయ వ్యవస్థ."- మనీశ్? తివారీ, కాంగ్రెస్ ఎంపీపాలక వర్గం స్వేచ్ఛాధికా రాలతో ప్రజల హక్కులను నియంత్రిస్తుంటే, మరోవైపు న్యాయ వ్యవస్థ కార్యనిర్వాహక వర్గానికి అతీతంగా స్వతంత్ర నియమకాలతో తన స్వంత పరిధిని కాపాడుకునే ప్రయత్నం చేస్తోందని మనీశ్? తివారీ అన్నారు. పార్లమెంట్, ఇతర శాసన వ్యవస్థలు మాత్రం పూర్తిగా మూలనపడిపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చట్టసభలు తమ రాజ్యాంగబద్ధమైన బాధ్యతలైన ప్రజా సమస్యల చర్చ, చట్టాల సమగ్ర పరిశీలన వంటి



విషయాలను పక్కనబెట్టాయన్నారు. కేవలం రాజకీయ అధికారాన్ని చేజిక్కించుకోవడం కోసం రాజకీయ పార్టీలు కొట్లాడుకునే యుద్ధ ప్రాంగణాలుగా చట్టసభలు మారిపోయాయని తివారీ చెప్పుకొచ్చారు. 1990ల ప్రారంభం నుంచి దేశంలో రాజకీయ, రాజ్యాంగ నైతిక పతనం ప్రారంభమైందని, ఆ దిగజారుడు ప్రక్రియ ఇప్పటికీ ఆగకుండా మరింత దిగజారు తోందని విమర్శించారు.అలాగే, పార్లమెంట్ సమావేశాల పనిదినాలపై కూడా మనీశ్? తివారీ కీలక కామెంట్స్ చేశారు. స్వతంత్ర భారతంతో మొదటి లోక్‌సభ (1952-1957) ఏడాదికి సగటున 135 రోజులు సమావేశమై అనేక బిల్లులపై కూలంకషంగా చర్చించినట్లు పేర్కొన్నారు. ఇటీవల ముగిసిన 17వ లోక్‌సభ కేవలం 55 రోజులు మాత్రమే సమావేశమైందన్నారు. అందులోనూ దాదాపు 30 నుంచి 35 రోజులు ఆందోళనలు, గందరగోళం, వాయిదాలకే సరిపోయాయినట్లు చెప్పారు. 13, 14, 15, 16వ లోక్‌సభల పనితీరు కూడా అంతకంటే మెరుగ్గా ఏమీ లేదని తీవారీ గుర్తుచేశారు. ప్రస్తుతం నడుస్తున్న 18వ లోక్‌సభ సభను స్తంభింపజేసే విషయంలో, చట్టసభల పనితీరు సమయం గత లోక్‌సభ రికార్డులను కూడా అధిగమించేలా కనిపిస్తోందని తివారీ వ్యాఖ్యానించారు. పునర్ని ర్మాణం అవసరంభారత పార్లమెంట్, ఇతర శాసన వ్యవస్థలు తమ రాజ్యాంగ విధులని తిరిగి నిర్వర్తించాలంటే, మన ప్రజాస్వామ్య వ్యవ స్థను సమూలంగా పునర్నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తివారీ పునరుద్ఘాటించారు. కేవలం పేరుకే ప్రజాస్వామ్యంగా ఉంటూ, అంతర్గతంగా ప్రతిష్టంభనలతో నడిచే వ్యవస్థ వల్ల ప్రజలకు ఎలాంటి మేలు జరగదని ఆయన స్పష్టం చేశారు."భారత పార్లమెంట్, ఇతర శాసన వ్యవస్థలు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలంటే మన ప్రజాస్వామ్య వ్యవస్థను సమూలంగా పునర్నిర్మించాలి. పార్లమెంట్, శాసనసభలు తమ రాజ్యాంగ విధులు వదిలేసి, కేవలం అధికారాన్ని చేజిక్కించుకోవడానికి జరిగే యుద్ధ ప్రాంగణాలుగానే మారాయి. 1990ల ప్రారంభంలో మొదలైన ఈ పతనం ఇప్పటికీ ఆగకుండా కొనసాగుతూనే ఉంది. మొదటి లోక్‌సభ ఏడాదికి 135 రోజులు సమావేశమైంది. 17వ లోక్‌సభ కేవలం 55 రోజులు మాత్రమే నడిచింది. ఇక ప్రస్తుతం ఉన్న 18వ లోక్‌సభ ఆందోళనలతో గత దిగువసభ రికార్డులను కూడా అధిగమించేలా కనిపిస్తోంది."- మనీశ్? తివారీ, కాంగ్రెస్ ఎంపీపార్లమెంట్ వర్షాకాల సమావేశాలు నడుస్తున్న ప్రస్తుత తరుణంలో వివిధ ప్రజా సమస్యలపై ప్రతిపక్షాల ఆందోళనలు, సభ పదే పదే వాయిదా పడటం, బిల్లులపై సరైన చర్చ లేకుండానే ఆమోదం పొందడం వంటి పరిణా మాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో మనీశ్ తివారీ చేసిన చర్చనీయాంశంగా మారాయి.

# జెన్-జీ ఎప్పుడూ బీజేపీతోనే ఉన్నారు- సమాజంలోని ప్రతి వర్గం మోదీకి అండగా నిలుస్తుందనే నమ్మకం ఉంది

**న్యూ ఢిల్లీ :** జెన్ జీ ఎల్లప్పుడూ బీజేపీతోనే ఉన్నారని, సమా జంలోని ప్రతి వర్గం ప్రధాని మోదీకి అండగా నిలుస్తుందనే నమ్మకం ఉందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూశ్ గోయల్ ఆదివారం అన్నారు. మోదీ ప్రారంభించిన 'నషా ముక్త్ యువ ఫర్ వికసిత్? భారత్ సంకల్ప్? అభియాన్?'ను గోయెల్ ప్రశంసించారు. దేశ యువత ఉత్సాహం భారతదేశాన్ని మాదకద్రవ్య రహితంగా మారుస్తుందని ఆయన అన్నారు.

"జెన్ జీ ఎల్లప్పుడూ మాతోనే ఉన్నారు. జెన్? జీ మద్దతు, యువత శక్తి లేకుండా ప్రధాని మూడుసార్లు గెలిచి ఉండేవారు కాదు. సమాజంలోని ప్రతి వర్గం ప్రధాని మోదీతో నిలబడుతుందనే పూర్తి విశ్వాసంతో మేము ఉన్నాం. భారతదేశాన్ని మాదకద్రవ్య రహితంగా మార్చాలనే మన యువత ఉత్సాహం వికసిత్ భారత్‌కు పునాది వేస్తుంది. ప్రధాని మోదీ దార్శనికతకు అనుగుణంగా యువతీ యువ కులు మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా సాగే ఈ సామూహిక పోరాటంలో చేరతారని నాకు పూర్తి నమ్మకం ఉంది" అని పీయూశ్ గోయెల్? అన్నారు.రాహుల్ గాంధీ భయపడుతున్నారు! మరోవైపు ప్రధాని మోదీకి యువతలో పెరుగుతున్న ఆదరణ చూసి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భయపడుతున్నారు అని గోయెల్ అన్నారు. రాహుల్ గాంధీ గతంలో




తనకు తానే యువ నాయకుడిగా చెప్పుకుం టారు. కానీ ఇప్పుడు ఆ స్థాయి ఆదరణ ఆయనకు లేదు అని ఎద్దేవా చేశారు. యువ ఓటర్లు మద్దతు ఎప్పుడూ బీజేపీకే ఉంటుందని అన్నారు. భారత్?ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలన్న ప్రధాని మోదీ దార్శనికతకు వారు జై కొడుతున్నారని పేర్కొన్నారు.డ్రగ్స్ రహిత సమాజం కోసం1997 నుంచి 2012 మధ్య జన్మించిన యువతను జెన్? జీ ఉంటారు. ప్రధాని మోదీ ఈ రోజు 'నషా ముక్త్ యువ ఫర్ వికసిత్? భారత్ సంకల్ప్? అభియాన్?' ప్రారంభించి, 28 వేలకుపైగా ప్రాంతాల్లోని కోటి మందికి పైగా యువతతో వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా మాట్లాడారు. తాము ప్రారంభించిన ఈ కార్యక్రమం వ్యక్తిగత శ్రేయ స్సుతో పాటు, కుటుంబాలు, సమాజం, యావత్ దేశ విస్తృత ప్రయోజనాలను అందిస్తుందని పేర్కొన్నారు. వికసిత్ భారత్? సంకల్ప్ అభియాన్ కోసం మాదకద్రవ్య రహిత సమాజం ఉండాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. ముఖ్యంగా యువత శారీరకంగా ఆరోగ్యం గా, మానసికంగా దృఢంగా ఉండాలని, ఆత్మవిశ్వా సంతో ఉండాలని అన్నారు. మాదకద్రవ్యాల వంటి వినాశకరమైన అలవాట్లకు శాశ్వతంగా దూరంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు.వికసి త్ భారత్ సంకల్ప్ అభియాన్‌లో భాగంగా చేపట్టిన మాదక ద్రవ్య రహిత యువత కార్యక్రమంలో వర్చువల్‌గా పాల్గొన్న ప్రధాని డ్రగ్స్ రహిత సమాజం దేశాభివృద్ధికి ఎంత అవసరమో వివరించారు. గతేడాది కాశీలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభమైన ఈ కార్యక్రమం ఇప్పుడు 125 ఆధ్యాత్మిక సంస్థల సహకారంతో దేశవ్యాప్తంగా విస్తరిస్తోందన్నారు. యువత భవిష్యత్తును నిర్వీర్యం చేస్తున్న డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టేందుకు కేంద్రప్రభు త్వం ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తోందని చెప్పారు. ఈ ఉద్యమం కేవలం ఓ వ్యక్తి కోసమో, ఓ కుటుంబం కోసమో కాదని వాటన్నింటికి మించి దేశం కోసమని ప్రధాని మోదీ తెలిపారు. వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవాలంటే యువత శారీరకంగా, మానసి కంగా, ఆరోగ్యంగా, ఆత్మవిశ్వాసంతో ఉండట మే కాకుండా డ్రగ్స్ లాంటి మహమ్మారులకు దూరంగా ఉండటం అత్యంత ఆవశ్యకమని ప్రధాని చెప్పారు. "ఓ యువకుడు డ్రగ్స్ మహమ్మారి బారినపడితే, అప్పుడు ఆ యువకుడే మాత్రమే కాదు ఓ కల కూడా ఓడిపోతుంది. ఓ కల అంతరించిపో తుంది. ఓ కుటుంబం ఓడిపోతుంది. కుటుంబ మంతా నాశనం అవుతుంది. సమాజం కూడా అసహ్యించు కుంటుంది. మత్తు కేవలం శరీరానికి మాత్రమే నష్టం చేయదు. మత్తు ఓ తల్లి నవ్వును కూడా లాగేసుకుంటుంది" అని మోదీ అన్నారు.

## ఇండోనేషియాలో ఘోర అగ్నిప్రమాదం.. ఐదుగురి మృతి, 41 మంది గల్లంతు..



**జకార్తా:** ఇండోనేషియాలోని మదురా ద్వీపం సమీపంలో ఘోర అగ్నిప్రమాదం జరిగింది. (ఆదివారం) సముద్రంలో ప్రయాణిస్తున్న ఓ ఫెర్రీలో ఒక్కసారిగా మంటలు చెలరేగి ఐదుగురు మృతిచెందగా.. 41 మంది గల్లంతయ్యారు. ప్రమాదం జరిగిన సమయంలో ఫెర్రీలో మొత్తం 271 మంది ప్రయాణికులు ఉన్నట్లు స్థానిక అధికారులు తెలిపారు. సమాచారం అందిన వెంటనే సహాయక బృందాలు ఘటనాస్థలికి చేరుకుని రక్షణ చర్యలు చేపట్టాయి. గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతుండగా.. మరికొందరిని సురక్షితంగా కాపాడారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.ఇండోనేషియాలోని రెండో అతిపెద్ద నగరమైన తూర్పు జావాలోని సురబయ నుంచి దక్షిణ సులవేసిలోని మకాస్సర్‌కు వెళ్తుండగా ఈ అగ్నిప్రమాదం జరిగింది. ప్రమాదానికి గురైన ఫెర్రీని ముతియారా సంతోసా-2గా అధికారులు గుర్తించారు. సహాయక చర్యల కోసం తొమ్మిది నౌకలను ఘటనాస్థలికి పంపించారు. నౌకకు నిప్పంటుకున్న వెంటనే భారీగా పొగలు వ్యాపించాయి. దీనికి సంబంధించిన వీడియోలు, ఫొటోలు నిమిషాల వ్యవధిలోనే సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. మంటల నుంచి ప్రాణాలను కాపాడుకునేందుకు కొందరు ప్రయాణికులు ఫెర్రీ నుంచి సముద్రంలోకి దూకిన దృశ్యాలు కలవరపెడుతున్నాయి. అయితే, ఈ ప్రమాదానికి గల కారణాలపై అధికారులు ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.



# జీరో సైజ్ ఉంటేనే హీరోయిన్లా?

"రాకీ ఔర్ రాణి కీ ప్రేమ్ కహానీ" చిత్రంతో గుర్తింపు పొందిన నటి అంజలి ఆనంద్.. బాలీవుడ్‌లో నటీమణులు ఎదుర్కొంటున్న బాడీ షేమింగ్, ఆన్‌లైన్ ట్రోలింగ్‌పై గళమెత్తారు. ప్రస్తుతం ధమాల్ 4 సినిమాలో నటించిన ఆమె చిత్ర పరిశ్రమలో అందానికి ఉన్న సంకుచిత నిర్వచనాలను సూటిగా నిలదీశారు. "బాలీవుడ్‌లో గ్లామర్ అంటే కేవలం 'జీరో సైజ్' శరీరాకృతి మాత్రమేనా? ఒక నటి ప్రతిభను కాకుండా, ఆమె రూపాన్ని బట్టి భవిష్యత్తును ఎందుకు అంచనా వేస్తున్నారు?" అని అంజలి ప్రశ్నించారు. తన నటన, కష్టం కంటే తన బరువు గురించే సమాజం ఎక్కువగా చర్చించడం బాధాకరమని, అయితే అటువంటి విమర్శలకు కుంగిపోకుండా తన ప్రతిభతోనే సమాధానం చెబుతానని ఆమె స్పష్టం చేశారు. తన పోరాటం కేవలం తన కోసమే కాదని, ఇటువంటి వివక్షను ఎదుర్కొంటున్న ప్రతి అమ్మాయి కోసమని ఆమె పేర్కొన్నారు. సంప్రదాయ కథానాయికల రూపానికి భిన్నంగా ఉండే నటీమణులకు బాలీవుడ్‌లో ఇప్పటికీ ఆశించిన స్థాయిలో పాత్రలు లభించడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. నటీమణుల బాహ్య రూపాన్ని కాకుండా, వారి నైపుణ్యాలను, భావోద్వేగాలను వాడుకునేలా రచయితలు, దర్శకులు పాత్రలను సృష్టించాలని ఆమె కోరారు. 'ధమాల్ 4'లో తన పాత్ర, తాను వ్యక్తిగతంగా వ్యతిరేకించే అంశానికి సంబంధించి ఉండటంతో, దానిని అంగీకరించే ముందు కొంత మానసిక సంఘర్షణకు లోనైనట్లు ఆమె వెల్లడించారు.



# డౌటే లేదు..
# డిసెంబర్ 3నే ఫౌజీ: మైత్రి

రెబల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'ఫౌజీ' చిత్రంలో హీరోగా నటిస్తున్న విషయం తెలిసిందే. కొంతకాలం క్రితమే ఈ చిత్రాన్ని డిసెంబర్ 3న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. అయితే ఆ తర్వాత ఈ సినిమాకు సంబంధించిన పెద్దగా ఎలాంటి అప్డేట్లు బయటకు రాలేదు. ఈ చిత్రాన్ని మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌పై అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు. తాజాగా 'కేజేక్యూ' సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్‌కు హాజరైన ఈ చిత్ర నిర్మాతల్లో ఒకరైన రవిశంకర్‌ను యాంకర్ 'ఫౌజీ' సినిమా గురించి ఏమైనా అప్డేట్ ఇవ్వాలని ప్రశ్నించారు. దీనికి స్పందించిన రవిశంకర్, "ముందుగా ప్రకటించినట్లుగానే డిసెంబర్ 3న 'ఫౌజీ' సినిమాను విడుదల చేస్తాం. అంతేకాదు, విడుదలకు ఒక రోజు ముందు అంటే డిసెంబర్ 2న ప్రపంచవ్యాప్తంగా ప్రీమియర్స్ కూడా వేస్తాం" అని స్పష్టం చేశారు. నిర్మాత విడుదల తేదీపై పూర్తి విశ్వాసంతో ఈ ప్రకటన చేయడంతో ప్రభాస్ అభిమానుల్లో మరింత ఉత్సాహం నెలకొంది. ఈ సినిమా ఎలాంటి వాయిదాలు లేకుండా డిసెంబర్ 3న ప్రేక్షకుల ముందుకు వస్తుందని వారు గట్టి నమ్మకంతో ఉన్నారు. అలాగే, 'ఫౌజీ' బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధిస్తుందనే ఆశాభావాన్ని కూడా అభిమానులు వ్యక్తం చేస్తున్నారు. ఈ చిత్రంలో ఇమాన్వి కథానాయికగా నటిస్తుండగా, హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్నారు. విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్నారు.




# 'ఎల్లమ్మ' పోస్టర్ రిలీజ్

ప్రముఖ సంగీత దర్శకుడు, రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులకు అదిరిపోయే సర్‌ప్రైజ్ అందింది. ఆయన కథానాయకుడిగా వెండితెరకు పరిచయం అవుతున్న 'ఎల్లమ్మ' చిత్రం నుంచి ఫస్ట్ లుక్ పోస్టర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈ చిత్రంలో దేవి శ్రీ ప్రసాద్ 'పర్షి' అనే శక్తివంతమైన పాత్రలో నటిస్తున్నారు. ఈ లుక్ విడుదలైన కొద్దిసేపటికే సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. విడుదలైన పోస్టర్‌లో దేవి శ్రీ ప్రసాద్ రెట్రో రగ్డ్ లుక్‌లో, పల్లెటూరి యువకుడిగా ఎంతో సహజంగా కనిపిస్తున్నారు. ఆయన పాత్ర పేరు 'పర్షి' అని ప్రకటిస్తూ, "మీరు గుర్తుంచుకునే పేరు, మీరు ఎప్పటికీ మరచిపోలేని ప్రయాణం" అనే క్యాప్షన్‌ను జోడించారు. దీన్నిబట్టి ఈ సినిమా మట్టితో ముడిపడిన ఒక బలమైన కథతో రాబోతోందని అర్థమవుతోంది. 'బలగం' వంటి జాతీయ అవార్డు పొందిన చిత్రంతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన వేణు యెల్దండి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండటంతో అంచనాలు తారాస్థాయికి చేరాయి.

# చిరు, నాగ్‌తో అనిల్ రావిపూడి మల్టీస్టారర్



దర్శకుడు అనిల్ రావిపూడి టాలీవుడ్ సీనియర్ హీరోలు మెగాస్టార్ చిరంజీవి, నాగార్జునలతో క్రేజీ సినిమా తెరకెక్కించబోతున్నాడట. ఇలా ఇద్దరూ కలిసి ఒకే సినిమాలో కనిపిస్తే అభిమానులకు అది నిజంగా పండగ అనే చెప్పొచ్చు. అంతేకాదు.. తెలుగు రాష్ట్రాలతో పాటు ఓవర్సీస్ మార్కెట్‌లో కూడా ఈ సినిమాపై భారీ క్రేజ్ ఏర్పడే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# విన్సెంట్ పాస్టోర్ అనుమానాస్పద మృతి

'ది సోప్రానోస్' సిరీస్‌తో ప్రపంచవ్యాప్త గుర్తింపు పొందిన ప్రముఖ హాలీవుడ్ నటుడు విన్సెంట్ పాస్టోర్ (80) కన్నుమూశారు. న్యూయార్క్‌లోని తన నివాసంలో ఆయన



మరణించినట్లు అధికారులు ధ్రువీకరించారు. గత కొన్ని రోజులుగా ఆయన నుంచి ఎలాంటి సమాచారం లేకపోవడంతో అనుమానం వచ్చిన పోలీసులు, ఆయన నివాసానికి వెళ్లి పరిశీలించగా మృతదేహం లభ్యమైంది. మరణానికి గల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదని, ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరుపుతున్నామని పోలీసులు వెల్లడించారు. క్రైమ్ డ్రామా సిరీస్ 'ది సోప్రానోస్'లో ఆయన పోషించిన సాల్వటోర్ 'బిగ్ పుస్సీ' బాన్‌పెన్‌సీరో పాత్ర విశేష ప్రజాదరణ పొందింది. గ్యాంగ్‌స్టర్, టఫ్-గై తరహా పాత్రలకు ఆయన పెట్టింది పేరు.

# రజనీకాంత్ కోసమే జైలర్-2లో నటించా

విజయ్ సేతుపతి తాజాగా తన కెరీర్‌కు సంబంధించి ఓ సంచలన నిర్ణయాన్ని వెల్లడించారు. గతంలో కేవలం కథలు నచ్చి, మంచి స్కోప్ ఉన్న అనేక సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు, గెస్ట్ రోల్స్ చేశానని విజయ్ సేతుపతి గుర్తు చేసుకున్నారు. అయితే ఇకపై సినిమాల్లో ఎలాంటి అతిథి పాత్రలు చేయకూడదని నిర్ణయించుకున్నట్లు స్పష్టం చేశారు. అయితే రాబోయే 'జైలర్-2' సినిమా మాత్రమే దీనికి ఏకైక మినహాయింపు అని, అది కూడా కేవలం సూపర్‌స్టార్ రజనీకాంత్ కోసం మాత్రమే ఆ పాత్ర చేయడానికి అంగీకరించానని చెప్పారు. ఈ నిర్ణయం వెనుక ఉన్న అసలు కారణాన్ని వివరిస్తూ.. "రజనీకాంత్‌తో కలిసి పనిచేసే అరుదైన అవకాశం వదులుకోకూడదనే ఉద్దేశంతోనే 'జైలర్-2'లో గెస్ట్ రోల్ చేశాను. ఒకవేళ రజనీ గారితో కలిసి నా ఫోటో ఉన్న పోస్టర్ వస్తే, ఎవరూ నన్ను ప్రత్యేకంగా గమనించరు.





కాలేజీ రోజుల్లో తనకు ఎదురైన ఓ భయంకరమైన సంఘటన గురించి బుల్లితెర నటి శుభాంగి ఆత్రే తాజాగా ఓ ఇంటర్వ్యూలో గుర్తు చేసుకుంటూ ఎమోషనల్ అయ్యారు. ఆమె ఇంటర్ చదవుతున్న రోజుల్లో ఓ వ్యక్తి రోజు బైక్‌పై ఫాలో అయ్యేవాడని.. అతని చర్యలు చూసి భయపడిపోయానని శుభాంగి చెప్పింది. 'నేను ఇండోర్‌లో 10-11వ తరగతి చదవుతున్నప్పుడు ఓ వ్యక్తి రోజు బైక్‌పై మమ్మల్ని ఫాలో అయ్యేవాడు. కాలేజీ గోడలపై, రోడ్డుపై నా పేరు, తన పేరు కలిపి రాసేశాడు. మా ఇంటికి ఎదురుగా ఉన్న గోడపై కూడా అలానే రాశాడు. నేను అతనితో ఒక్కసారి కూడా మాట్లాడలేదు. కానీ మా వెనకే తిరిగేవాడు. ఓ సారి మా అక్క అతనితో మాట్లాడింది. 'ఇలా తిరడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని.. ఏదైనా సాధించి రా.. అప్పుడు మనం మాట్లాడుకుందాం'అని చెప్పింది. కొన్నాళ్ల తర్వాత అతను కనిపించకుండా పోయాడు. ఇలాంటి వేధింపులు ఆడపిల్లలను చాలా భయానికి గురి చేస్తాయి. బయటకు కూడా రాలేరు. ఇంట్లో వాళ్లు కూడా భయపడతారు. వేధింపులపై మహిళలు, యువతులు మౌనంగా ఉండకూడదు. ధైర్యంగా ఎదురు తిరగాలి. నేటి తరం అమ్మాయిలు తమ రక్షణ విషయంలో మరింత జాగ్రత్తతో వ్యవహరించడం మంచి పరిణామం' అని శుభాంగి అన్నారు.

**కాలేజీ గోడలపై నా పేరు రాసేవాడు**

# థియేటర్లలో మిస్సయినా జీ5లో మిస్‌కాకండి

అక్కినేని అఖిల్ కథానాయకుడిగా నటించి, బాక్సాఫీస్ వద్ద సంచలన విజయం సాధించిన 'లెనిన్' చిత్రం ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ వేదిక 'జీ5' (జుజు5) వేదికగా ఈ సినిమా ఆగస్టు 7వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కానున్నట్లు అధికారిక ప్రకటన వెలువడింది. "కొడుతున్నాం కాదు.. కొట్టేశాం అంతే! థియేటర్లలో మిస్ అయితే.. జీ5లో అస్సలు మిస్ అవ్వకండి" అనే ట్యాగ్‌లైన్‌తో జీ5 ఈ



విషయాన్ని వెల్లడించింది. ఈ సందర్భంగా అక్కినేని నాగార్జున విడుదల చేసిన ప్రత్యేక వీడియోను జీ5 తెలుగు సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. "'లెనిన్' సినిమాను థియేటర్లలో ఆదరించి పెద్ద హిట్ చేసినందుకు ప్రేక్షకులకు ధన్యవాదాలు. ఇప్పుడు మనోడు నేరుగా మీ ఇంటికి వచ్చేస్తున్నాడు. అక్కడ కూడా అలాగే ఆదరించండి, తప్పకుండా చూడండి" అంటూ నాగార్జున ఈ వీడియోలో విజ్ఞప్తి చేశారు. జులై 10న థియేటర్లలో విడుదలైన ఈ రూరల్ యాక్షన్ డ్రామా, అఖిల్ కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా నిలిచింది. ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా రూ. 100 కోట్ల గ్రాస్ కలెక్షన్లను అధిగమించినట్లు చిత్ర నిర్మాతలు అధికారికంగా ప్రకటించారు. థియేటర్లలో ఈ సినిమాను వీక్షించలేకపోయిన ప్రేక్షకుల కోసం విడుదలైన నెల రోజులు గడవకముందే ఓటీటీలో అందుబాటులోకి తీసుకువస్తున్నారు.